నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం
15 మార్చి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల




# మహిళా సాధికారత ప్రభుత్వ లక్ష్యం: జిల్లా కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: నిరుపేద మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. వై ఎస్ ఆర్ ఈ బి సి నేస్తం పథకం కింద లబ్ధిదారులైన మహిళలకు ఆర్థిక సహా యం అందించే కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా బనగా నపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం బటన్ నొక్కి ఆన్ లైన్ ద్వారా ప్రారం భించారు. స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, బాపట్ల శాసనస భ్యులు కోన రఘుపతి కలిసి లబ్ధిదారులకు చెక్కు రూపంలో నగదు పంపిణీ చేశారు.మహిళా సాధికారత కొరకు ప్రభుత్వం బాటలు వేస్తుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. అన్ని సామాజిక వర్గాలలో ఆర్థికంగా వెనుకబ డిన మహిళలకు ఈ పథకాన్ని వర్తింపచేసేలా ప్రభు త్వం చర్యలు తీసుకుందన్నారు. పేద






మహిళలకు ఏడాదికి రూ.15000లు చొప్పున గడిచిన మూడేళ్లలో రూ.45000 ఆర్థిక సహాయం అందించిందన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో 25,128 మందికి రూ.37.69 కోట్లు ఆర్థిక సహాయం చేసిందన్నారు. ఆన్ లైన్ ద్వారా నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలలోకి నగదు జమ చేసినట్లు వివరించారు. ప్రభుత్వం కల్పించే అవకా శాలను లబ్ధిదారులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సహాయంతో జీవనోపాధి యూనిట్లు స్థాపించుకుని ఉన్నతంగా ఎదగాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ ఏ ఈ ఓ చిట్టిబాబు, సిబ్బంది లబ్ధిదా రులు, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నగరం, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రమైన నగరంలో జనసేనతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉభయ పార్టీల సమన్వయకర్త మత్తి భాస్కరరావు జనసేన పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం మండల పరిధిలోని మీసాలవారిపాలెంలో గత కొంత కాలంగా తాగునీరు రంగుమారి వస్తుందని అధికారులకు, పంచాయితీ సిబ్బందికి చెప్పినా ఫలితం లేకపోవటంతో జనసైనికులు సమకూర్చిన నిధులతో వాటర్ ట్యాంక్ ను శుభ్రం చేశారు. రహదారి సక్రమంగా లేకపోవటంతో రోడ్లను మరమ్మతులు చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గోపరాజు ఉదయ్‌కృష్ణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చింతల సుబ్బారావు, చింతల చిరంజీవి, వడ్రాణం రవితేజ, పోతంశెట్టి గోపి, కొలగాని శ్రీనివాసరావు, చింతల ప్రవీణ్, మీసాల చంద్రశేఖర్, మీసాల



మణికంఠ, చింతల రాజేష్, చింతల పృధ్వీ, నర్రా బాజి, పోతంశెట్టి ధర్మతేజ, పొగడదండ రాధాకృష్ణ, పోతంశెట్టి హరి, పోతంశెట్టి సదాశివరావు, వక్కపట్ల శ్రీనివాసరావు, మీసాల రాముడు, మీసాల కొండలు, యాసం శ్రీను, పోతంశెట్టి రంగారావు, చింతల వెంకట్రామయ్య, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: రక్త దానం చేయండి ప్రాణాలు నిలపండని తాసిల్దార్ నిర్మలానంద బాబా అన్నారు. కర్లపాలెం రెవెన్యూ కార్యాలయంలో కరపత్రంను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బాపట్ల జిల్లా పొట్టిశ్రీరాములు పరిరక్షణ కమిటీ వైస్ చైర్మన్ తునుగుంట్ల వెంకట సుబ్బారావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈ నెల 16 న మెగా రక్త దాన శిబిరం జరుగునన్నారు. ఆంధ్ర రాష్ట్ర కీర్తి పథకాల నిలువెత్తు నిదర్శనం శ్రీ పొట్టి శ్రీరాములు అన్నారు. రక్తదానం లో పాల్గొన్న ప్రతి రక్తదాతకు సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సత్కరిస్తారని



తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల పొట్టి శ్రీరాములు సేవా సమితి అధ్యక్షులు బి. రాం బాబు, కార్యదర్శి కోడూరి చంద్రశేఖర రావు, కర్లపాలెం ఇం డియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఈ .పోలీసు రావు తదితరులు పాల్గొన్నారు.

### శివ నాయుడు కుటుంబానికి ఎమ్మెల్యే, కాపు సంఘం ఆర్థిక సాయం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం తాడి పాపయ్య వారి వీధిలో నివసిస్తున్న నిరుపేదైన శివ నాయుడు మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి ఆదేశాలు మేరకు వైసిపి టౌన్ సెక్రెటరీ ఇనుపగోళ్ళ రంగారావు ద్వారా 5000 రూపాయలు, మరియు కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇకుర్తి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రూ 10,000 లు వారి కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. వెంకటప్పయ్య, పిల్లి శేఖర్, కొట్రా కోటయ్య కె. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



### ఘనవ్యర్థాల నుండి సంపద సృష్టి పై శిక్షణ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ఈస్ట్ బాపట్ల గ్రామపంచాయతీ పరిధిలోని నందిరాజుతోట ఎస్ డబ్ల్యూ పీసి షెడ్ నందు గురువారం ఘన వ్యర్థాల నిర్వహణ మరియు చెత్త నుండి సంపద తయారీ గురించి శిక్షణా కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా పాల్గొన్న బాపట్ల ఎంపీడీఓ పర్రె విజయ్ శేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో క్లాప్ మిత్రాలు, పారిశుధ్య పనులు చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడంలో ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు .గ్రామపంచాయతీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికుల జీతభత్యాల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో శ్రద్ధ వహించాలని చెప్పారు.ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ గురించి ఇ ఓ పి ఆర్ అండ్ ఆర్ డి పులి శరత్ బాబు శిక్షణ ఇచ్చారు. ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బాపట్ల మండలంలోని పంచాయతీ కార్యద ర్శులు, క్లాప్ మిత్రాలు,షెడ్డు మిత్రాలు పాల్గొన్నా రు.



## టీడీపీ, జనసేన, బీజేపీ కుటుంబ సభ్యులు కలిసికట్టుగా పనిచేయాలి

నిజాంపట్నం, మేజర్ న్యూస్: అభివృద్ధిలో మన రాష్ట్రం వెనుకబడిందని మరల రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా మన రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ఎంతో అవసరమని నిజాంపట్నం టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ అన్నారు. జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి మిత్రపక్షమైన జనసేన నాయకులు, కార్యకర్తలతో మండలంలోని అమ్మొదాలపల్లి పంచాయతీలోని రేపల్లె, నిజాంపట్నం రహదారి ప్రక్కన రైస్ మిల్లు ఎదురుగా గురువారం ఉమ్మడి పార్టీ అభ్యర్థులు జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ నియోజక ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడుతూ మన రేపల్లె నియోజకవర్గం డెల్టా టైగర్ అనగాని సత్యప్రసాద్ ఉండటం నియోజకవర్గప్రజలకు అదృష్టమన్నారు. గత టిడిపి ప్రభుత్వం లో రెండు వేల కోట్లతో నియోజకవర్గంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఒక్క



నిజాంపట్నం పంచాయతీలోని 15 కోట్లతో ఆసుపత్రి హార్బర్ కి రహదారి గ్రామంలో సిమెంట్ రోడ్లు వేయటం జరిగిందని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే స్థాయికి మించి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. టిడిపి, జనసేన ,బిజెపి, ఉమ్మడి అభ్యర్థి అయిన అనగానే మూడోసారి గెలిపించు కుందామన్నారు. జడ్పిటిసి సభ్యులు, టిడిపి నాయకుడు నర్రాసుబ్బయ్య మాట్లాడుతూ టిడిపి జనసేన బిజెపి మనమంతా ఉమ్మడి కుటుంబం సభ్యులమని మనలో ఎక్కువ తక్కువ లేకుండా సమిష్టి కృషితొకష్టపడి పని చేసి రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ని నియోజకవర్గంలో అనగానిసత్య ప్రసాద్ ని గెలిపించుకుందాం అన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ మత్తి భాస్కరరావు మాట్లాడుతూ ఒక పార్టీ నడపాలంటే వేల కోట్లు వెనకేసుకున్న వారికే సాధ్యమని అటువంటిది పవన్ కళ్యాణ్ ఒక్క రూపాయి ఆశించకుండా పార్టీని నడిపిస్తున్నారని ఆయన చెప్పారు. మనమంతా ఐక్యమత్యంతో పనిచేసి అనగానిని గెలిపించి చంద్రబాబు నాయుడుకి గిఫ్టుగా ఇద్దామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి నాయకులు మరక మసలయ్య, మైలానరేష్ యాదవ్, నాయుడు గోపి, ఉదయ్, కొండేపు ఓం ప్రకాష్, మరక నాగరాజు, కోసూరి శ్రీను, నర్రా వెంకటేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్థిక సాయం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం తాడి పాపయ్య బజారుకు చెందిన దివ్యాంగుడైన నెల్లూరు నాగేశ్వరరావు పూర్తిగా పేదరికం అనుభవిస్తూ అద్దె నివాసంలో ఉంటూ సమోసాలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. రహదారిపై వెళ్తున్న క్రమంలో తూలి వచ్చి పడిపోగా వైద్యశాలకు తరలిం చారు.చికిత్స పొందుతూ నాగేశ్వం రావు మృతి చెందారు. మృతుడి మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం చేయాలని ఆర్గనైజేషన్ సభ్యులను స్థానికులు కోరడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మట్టి ఖర్చుల నిమిత్తం మృతుడు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహా యాన్ని గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

### పార్టీ జెండా ఆవిష్కరించిన నామన శివన్నారాయణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయ ఆవరణ లో జనసేన పార్టీ జెండా ఆవిష్కరించి బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ శ్రేణులు అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరిచిన బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ.ఈ కార్యక్రమంలో పీవీ పాలెం జనసేన పార్టీ మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్( దాదా), ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ కమిటీ సభ్యులు జిడుగు విజయ మాధురి, ఆగిశెట్టి సుజిత, ఉసా మాధవి, ఆరమల్ల సుజిత్, షేక్ ఆసిఫ్, షేక్ కరిముల్లా, ఉసా శివరాం ప్రసాద్, మడాసాని బాలాజీ, ఇమ్మడాబత్తిన సుధాకర్ రావు, వెంకటేశ్వర్లు, కాటూరి రత్నకుమార్, నామన శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ కమిటీకి దేవుని చిత్రపటం బహుకరించిన వి హెచ్‌పి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం గాయత్రీ అపార్ట్మెంట్ త్యాగరాజ్ నగర్ లో వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళా ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో వెంకటేశ్వర వజ్రకవచం, రామనామ సంకీర్తన,పాటలు పాడటం జరిగింది. తదుపరి రజని ముత్తైదువులకు పండు తాంబూలం ఇవ్వటం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ వారికి కల్యాణ వెంకటేశ్వరస్వామి చిత్రపటం బహూకరించారు. కార్యక్రమం లో సింగారావు, నటరాజ్, శివన్నారాయణ, గృహలక్ష్మి, ల లిత, కళ, విజయ, మల్లేశ్వరి కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

### పఠాన్ రాజేష్ కాంగ్రెస్ గూటికి



బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్:గోపాపురం, పుండ్ల, ఈతే రు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను కలుసుకొని వారిని మరల పార్టీలో ఆహ్వానిస్తూ పార్టీ కోసం పని చేయవలసిందిగా బాపట్ల జిల్లా మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ మండల ప్రెసిడెంట్ పల్లపట్ల శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు బక్క రోశయ్య,చింతా బాబురావు, మాజీ కౌన్సిలర్ పోల్ రెడ్డి సీనియర్ నాయకులు కోరారు.

# బొప్పూడి 'బహిరంగ సభ' చరిత్రలో నిలపాలి




- 17న 'కూటమి ఎన్నికల శంఖారావం' సభను విజయవంతం చేయాలి
- ఒంగోలు నియోజకవర్గం నుండి 10 వేల మందికిపైగా కార్యకర్తలు తరలిరావాలి
- విస్తృత స్థాయి సమావేశంలో దామచర్ల జనార్ధన్ క్యాడర్‌కు పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్:ఈనెల 17వ తేదీన చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద చేపట్టిన టిడిపి, జనసేన, బిజేపి కూటమి ఎన్నికల శంఖారావం సభ చరిత్రలో నిలచేలా విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు అసెంబ్లీ అభ్యర్ధి దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. ఒంగోలు నియోజకవర్గం నుండి 10వేల మందికిపైగా పార్టీ నాయకులు, కార్య కర్తలు సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. గురువారం దామచర్ల జనార్దన్ అధ్యక్షతన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ 17వ తారీఖున చిలకలూరిపేట మండలం బొప్పూడి వద్ద జరుగు ఎన్నికల విజయ శంఖారావం విజయవంతం చేయాలన్నారు. ఈ సభకు అత్యధిక సంఖ్యలో తరలిరావాన్నారు. ఒంగోలు నియోజకవర్గం నుండి 10వేల మందికి తగ్గకుండా వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఒంగోలు నియోజకవర్గం నుండి ప్రతి ఒక్కరు కూడా తరిలి రావాలని పిలుపునిచ్చారు. పది వేలు మంది తగ్గకుండా వచ్చేలా చూడాలని డివిజన్ అధ్య క్షులకి గ్రామ కమిటీ అధ్యక్షులకి సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, నియోజకవర్గ జన సమీకరణ పరిశీలుకులు మాజీ శాసనసభ్యులు బిమినేని చిట్టిబాబు, వినకొండ సుబ్రహ్మణ్యం, సంగా తిరపాతిరావు, మోరబోయిన గంగరాజు, బెజవాడ వెంకటేశ్వర్లు, మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, టీవీ శ్రీరామమూర్తి, బండారు మదన్, కార్పొరేటర్ మలగా రమేష్, నియోజకవర్గ, నగర, మండల పార్టీ నాయుకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధే జనసేన లక్ష్యం

## పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో షేక్ రియాజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: పేదల అభివృద్ధి, అభ్యున్నతే జనసేన పార్టీ లక్ష్యమని ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్నారు. ఒంగోలులోని జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహనీయుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్ రియాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్దే జనసేన పార్టీ లక్ష్యమని, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కినప్పుడే నిజమైన అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజా సమస్యల మీద ఎల్లవేళలా ఇలానే ఎప్పుడు పోరాటం చేస్తుందని, అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ముందుకు వెళ్తామన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ కీలకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి చనపతి రాంబాబు, ఒంగోలు నగర జనసేన పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ప్రచార కమిటీ ఛైర్మన్ జడబాల నాగేంద్ర, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు కళ్యాణ్ ముత్యాల, మొహమ్మద్ యూనిస్, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు దండే అనిల్, ఆర్‌కె నాయుడు ముత్యాల, జిల్లా జనసేన పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు కోసూరి శిరీష, ఒంగోలు నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగర పరిధిలో పనిచేస్తున్నపర్మినెంట్, ఔట్సోర్సింగ్ మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) నాయ కులు మున్సిపల్ కమిషనర్ కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఒంగోలు నగర కమిషనర్ జస్వంత్ రావును ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌డి సర్దార్, జిల్లా నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు, యూనియన్ గౌరవ అధ్యక్షులు పివిఆర్ చౌదరి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో శానిటరీ విభాగంలో ఔట్సోర్సింగ్ కార్మికులు ఆప్కాస్ 679 మంది 2019 నవంబర్, డిసెంబర్ నెలలో తీసుకున్న కార్మికులు 55 మంది 2020 కోవిడ్ వచ్చిన తర్వాత తీసుకున్న కార్మికులు అప్పటినుండి 2023 డిసెంబర్ వరకు 100 మంది, పర్మినెంట్ పారిశుధ్య కార్మికులు సుమారు 100మంది, ఇంజనీరింగ్ విభాగంలో 275 మంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. వీరందరూ దళిత, గిరిజన, మైనార్టీ కులాలకు చెందిన పేద కార్మిక వర్గం అన్నారు. పర్మినెంట్ కార్మికులకు సంబంధించిన సరెండర్ లీవులు, జిపిఎఫ్ అకౌంట్లు వెంటనే అమలు చేయాలని, వారికి రావాల్సిన బట్టలు, చెప్పులు, సబ్బులు, కొబ్బరి నూనె వెంటనే అందించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2022 సంవత్సరంలో శానిటేషన్ విభాగంలో అర్హత కలిగిన కార్మికులను సూపర్వైజర్లుగా గుర్తించాలని, వేతనం చేసి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఒంగోలు నగర పాలక సంస్థలో కార్మికులందరినీ ఆప్కాస్ లో పేర్లు నమోదు చేయబడింది అన్నారు. అర్హతను బట్టి, నైపుణ్యతను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోనాయకులు సీతారామయ్య పాల్గొన్నారు.

# కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

**మూడో విడత 'వైఎస్ఆర్ ఈబిసి నేస్తం' పథకం నిధులు విడుదల**

**లబ్ధిదారులకు నగదు చెక్కును అందజేసిన జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ**



ఒంగోలు, మేజర్‌న్యూస్: కుల, మతాలకు అతీతంగా పేద మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని జడ్పీ ఛైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చెప్పారు. వై.ఎస్.ఆర్. ఈ.బి.సి నేస్తం పథకంలో భాగంగా వరుసగా మూడో ఏడాది 2023-24 ఆర్థిక సంవత్సరానికి అర్హులైన మహిళల బ్యాంకు ఖాతాలలో నిధులు జమ చేయడానికి నంద్యాల జిల్లా బనగానపల్లిలో గురువారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్ర మానికి అనుబంధంగా కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో వెంకాయమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకారావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి లబ్ధిదారులకు బ్యాంకు చెక్కును అందిం చారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ప్రస్తుత విడతలో జిల్లాలో 38,001 మంది లబ్ధిదారులకు రూ.57 కోట్ల ఆర్థిక ప్రయోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. అగ్రకులాలకు చెందిన 45 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సుగల మహిళల జీవన ప్రమాణాలను పెంచడం ద్వారా ఆర్థికంగా సాధికారత సాధించేలా ప్రభుత్వం వారికి తోడ్పా టునిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక సహాయాన్ని ఈ దిశగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మేయర్ మాట్లా డుతూ మహిళాభ్యుదయానికి, మహిళలు స్వయం శక్తితో ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా నిలుస్తోందన్నారు. ఈ దిశగా అమలు చేస్తున్న పథకాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ.బి.సి. నేస్తం పథకంలో ఏడాదికి రూ.15 వేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న డబ్బులను మరింత ఆర్థిక స్వావలంబన దిశగా ఉపయోగిం చుకోవాలని లబ్ధిదారులకు ఆమె పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకారావు, మెప్మా పి.డి. రవికుమార్, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ జె. ఏడుకొండలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సెంట్రల్ డివైడర్‌కు బాలినేని శంకుస్థాపన



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన కొత్తపట్నంలో 47 లక్షల రూపాయల అంచనా వీళ్ళతో సెంట్రల్ డివైడర్ నిర్మాణానికి మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి శంకుస్థాపన చేశారు. గురువారం రాత్రి బస్టాండ్ సెంటర్లో ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సెంట్రల్ డివైడర్ ఒంగోలు కొత్తపట్నం రహదారి మధ్యలో 15/270 నుండి 16/0 కిలోమీటర్ల వరకు డివైడర్ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే బాలినేని తెలిపారు. ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్పర్సన్ సింగరాజు మీనా వెంకట్రావు మాట్లాడుతు డివైడర్ నిర్మాణ పనులు సత్వరమే చేపట్టడం జరుగుతుంద న్నారు. అనంతరం వజి రెడ్డిపాలెం గ్రామంలోని వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే బాలినేని లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి గ్రామ సర్పంచ్ జాలిరెడ్డి మాజీ ఎంపీపీలు వాయిల మోహన్ రావు బలగాని శ్రీనివాసరావు, వైసీపీ మండల అధ్యక్షులు డాక్టర్ రాఘవరావు, తంబి కాంతారావు, శివాజీ, బండి శ్రీను, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, శ్రీధర్ రెడ్డి,వైస్ ఎంపిపి తాతా కోటేశ్వరమ్మ, పార్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర బలగాలతో పోలీసులు కవాతు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఎన్నికల సమయంలో నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోనుటలో ప్రజలకు పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని భరోసా కల్పిస్తూ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని రెండవ పట్టణ సిఐ జగదీష్ గురువారం ఉదయం కొత్తపట్నం పోలీస్ స్టేషన్ వద్ద నుండి బస్టాండు రెడ్డిపాలెం నగర్ పట్టణ వీధుల్లో తిరుగుతూ కొత్తపట్నం బీచ్ వరకు కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు ప్రదర్శన జరిగింది. ప్రకాశం జిల్లా పోలీసులు త్వరలో జరగబోవు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని భరోసా కల్పించుటయే లక్ష్యంగా జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఒంగోలు టు టౌన్ సీఐ జగదీష్ ఆధ్వర్యంలో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపట్నం, బస్టాండ్, ప్రధాన రహదారులలో ముఖ్యమైన కాలనీల గుండా కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, సివిల్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో కొత్తపట్నం ఎస్సై సాంబశివరావు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా ఉద్యమ నేత, ప్రజా పోరాట యోధురాలు బృందాకరత్

## 'రీటా నేర్చిన పాఠం' అనే పేరుతో బృందా జీవిత విశేషాల పుస్తకావిష్కరణ




ఒంగోలు, మేజర్‌న్యూస్: మహిళా ఉద్యమ నేత, ప్రజా పోరాట యోధు రాలు, ఐద్వా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి బృందాకరత్ జ్ఞాపకాలను రీటా నేర్చిన పాఠం అనే పేరుతో పుస్తకం రూపంలో ప్రజాశక్తి బుక్ హౌస్ వారు ప్రచురించారు. గురువారం ఆ పుస్తకాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ప్రకాశం జిల్లా నేతలు ఐద్వా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడారు. జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ పి. కల్పన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల కోసం పనిచేసే కార్యకర్తలంతా, ప్రత్యేకంగా మహిళా ఉద్యమాల్లో పాల్గొనేవారు ఈ పుస్తకాన్ని తప్పక చదవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాశక్తి బుక్ హౌస్ నిర్వాహకురాలు పి. రజిని మాట్లాడుతూ బృందా కారత్ జ్ఞాపకాల పేరుతో విడుదలైన ఈ పుస్తకం 200 ఖరీదు ఉందని, 100 రూపాయలకే పాఠకులకు అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షమ్మీ, ఐద్వా జిల్లా నాయకురాల్లు యన్.మాలతి, జి. ఆదిలక్ష్మి, కె. రాజేశ్వరి, బి. పెద్దగోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొలగాని శ్రీనివాసరావు



నగరం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నల్లగొర్ల దేవిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొలగాని శ్రీనివాసరావు, కార్యదర్శు లుగా దొంతిబోయిన ఏడుకొండలు రెడ్డి, కొక్కిలిగడ్డ ప్రశాంత్, జాయింట్ సెక్రటరీలుగా శీలం పూర్ణచంద్ర శేఖర్‌రెడ్డి, తూనుగుంట్ల సుమన్, కమి టీ సభ్యులుగా దడిగ నాగమల్లేశ్వ రరావు, పురం శివనా గదుర్గా వెంకటేశ్వరరావులను నియమిస్తూ గురు వారం కేంద్రకార్యాలయం నుంచి ఉత్తర్వులం దుకున్నారు. అలాగే జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడుగా షేక్ అలీబుడా, ప్రధాన కార్యదర్శిగా షేక్ అన్వర్, కార్యదర్శులుగా ఎస్‌కె మున్నీర్, షరీఫ్‌బేగ్, జాయింట్ సెక్రటరీగా అబ్దుల్ మైమూన్‌లను నియమి స్తూ ఉత్తర్వు లందాయి. వీరి నియామకంపట్ల స్థానిక ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యు లు, పార్టీ నాయకులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పంట నమోదు పత్రాలు పొందండి



నగరం, మేజర్‌న్యూస్: రబీ సీజన్‌లో జరిగిన పంట నమో దు తుది జాబితా అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శిం చారని, సంబంధిత రైతులు ఆయా ఆర్బీకేలలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి పంట నమోదు పత్రాలు పొందాలని జిల్లా వ్యవసాయాధికారి వై రామ కృష్ణ అన్నారు. గురువారం స్థానిక రైతు భరోసా కేంద్రాన్ని రామకృష్ణ సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆర్బీకేల్లో విధులు నిర్వహిస్తున్న గ్రామ వ్యవ సాయ సహాయకులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. కార్యక్రమంలో రేపల్లె సహాయ వ్యవసాయ సంచా లకులు ఎస్‌డి అక్తర్ హుస్సేన్, మండల వ్యవసా యాధికారి వేమూరి రమేష్‌బాబు, ఏఇఓ కె. నాగశ్రీనివా సరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## తూర్పు గంగవరం పశు వైద్యశాల సందర్శన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవ రం గ్రామంలో ఉన్న పశు వైద్యశాలను రాష్ట్ర పశు సంవ ర్ధక శాఖ సంచాలకులు డా.అమరేంద్ర కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. బేబిరాణిగా, ఉప సంచా లకు సహాయ సంచాలకులు దర్శి పురుషోత్థామరాజు, మండల పశువైద్యాధికారి యం.రాంబాబు, తూర్పు గంగవరం పశు వైద్యశాలను, దర్శి పరిధిలలో ఉన్న తాళ్ళూరు మండలాలలో ఉన్న పశు సంవర్ధక సహాయకు లకు సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర సంచాలకులు వారు మాట్లాడుతూ పశు సంవర్ధన శాఖ ద్వారా అమలవుతున్న ప్రతి పథకమును (ఏకు భీమ, వాక్సినేషన్స్, గడ్డి విత్తనాలు) (ప్రతి పాడి రైతుకు అందం చేయుటలో ఎహెచ్ఎ తోడ్పాటు అందించుచు, పాడే- రైతులకు మేలు చేయు విధంగా పనిచేయాలి అని అన్నారు.

## రేషన్ డీలర్ కు భర్త వియోగం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామ రేషన్ డీలర్ ఇమడ బత్తు ని రమాదేవి భర్త భాస్క రరావు అనారోగ్యం తో మృతి చెందారు. వారి పార్థివ దేహానికి ఘనంగా కర్లపాలెం మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యు లు ఎం. పరమానం దకుమార్, సి హెచ్ వెంకటే శ్వర రావు, వాకా శివశంకర్, ఎస్. శ్రీనివాసరావు, బుద్దాం రాజు తదితరులు సందర్శి ంచి నివాళులు అర్పించారు. కుటు ంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాద నివారణకు చర్యలు చేపట్టాలి: కలెక్టర్





బాపట్ల, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్య ంగా అవసరమైన రోడ్డు భద్రత చర్యలు సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా రవాణా అధికారి సురేష్ వివరించారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 50 శాతం పైగా యువత మృత్యువాత పడుతుందని, రోడ్డు ప్రమా దాలు నివారించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో అన్ని కళాశాలలు, హై స్కూల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కల క్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పట్టణాల్లో అన్ని ప్రధాన కూడళ్లను క్షుణ్ణంగా పరిశీలించి సిగ్నల్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారి వెంబడి ఉన్న కళాశాలలు ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాలు జరగ కుండా సైన్ బోర్డులు, డేంజర్ గుర్తులు, డైవర్షన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదా రిలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న వద్ద ప్రమాదాల నివారణకు లైట్లు బ్లింకింగ్ చేయడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాల న్నారు. అదేవిధంగా రోడ్లపై ఇసుక ఉండడంతో ద్విచక్ర వాహనాలు తరచుగా ప్రమాదాలకు గురవుతు న్నాయని, ఎప్పటికప్పుడు రోడ్లను శుభ్రపరచుటకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సందర్భంలో గతంలో ప్రమాదాలకు సంబంధించిన వీడియోలు ప్రత్యేకంగా ప్రదర్శించితే సత్ఫలితాలు ఉంటాయన్నారు. అదేవిధంగా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తప్పకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడు తూ పోలీస్ శాఖ పరంగా ప్రమాదాలు నివారించుటకు తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సమావేశంలో నేషనల్ హైవేస్ అధికారి వెంకట్ దీపక్, క్రైమ్ డిఎస్పి జగదీష్ నాయక్, డిసిహెచ్ఎస్ శేషు కుమార్, ప్రజా రవాణా శాఖ డియం శ్రీనివాస్, బాపట్ల మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోషన్ పక్వాడపై అవగాహన



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన స్థానిక ఎస్‌సి పాలెంలో గల అంగన్వాడీ కేంద్రం వద్ద సూపర్ వైజర్ క్రిష్ణవేణి ఆధ్వర్యంలో పోషన్ పక్వాడపై మహిళలకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ కృష్ణవేణి మాట్లాడుతూ పోషణ్ అభియాన్ అనేది పోషణ్ 2.0 ముఖ్యమైన స్తంభం, ఇది పోషణ కోసం సమిష్టి చర్య దిశగా కమ్యూనిటీలను ఉత్తేజపరిచేందుకు జన్ ఆందోళన్ వ్యూహాన్ని ప్రోత్సహిస్తుంది. జన ఆందోళనలో భాగంగా, భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఐదవ పోషణ్ పఖ్వాడను 20 మార్చి 2024 నుండి 3 ఏప్రిల్ 2024 వరకు నిర్వహిస్తోంది. ఈ పోషన్ పఖ్వాడా మినుములపై అవగాహన పెంచడం, వృద్ధి పర్యవేక్షణపై దృష్టి సారించింది. 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రమోషన్, సక్షం అంగన్‌వాడీ కేంద్రాల చుట్టూ పనిని వేగవంతం చేయడం. మరింత ప్రత్యేకంగా, మిల్లెట్ ఆధారిత ఆహారాలను అనుబంధ పోషకాహారంతో అను సంధానం చేయడానికి డ్రైవ్‌ల ద్వారా పోషకాహార భద్రత కోసం మిల్లెట్స్‌ను ప్రోత్సహించడం, ప్రాచుర్యం పొందడం, గృహ సందర్శనలు, ఆహార ప్రదర్శన ప్రధాన దశకు చేరు కుంది అని తల్లులకు, గర్భినీలకు, చిన్నారులకు మంచి ప్రోటీన్లు పోషకాహారం అందించటమే పోషన్ పక్వాడ లక్ష్యం అని అన్నారు. అనంతరం అంగన్వాడీ వర్కర్స్ ఏర్పా టు చేసిన ప్రోటీన్లతో కూడిన పోషకాహారాన్ని గర్భిణీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పద్మావతి, లలిత, సత్యనారాయణమ్మ, అచ్చమ్మ, నాస రమ్మ, శివ, గర్భిణీ స్త్రీలు, తల్లులు పాల్గొన్నారు.

## పిల్లలను ఉత్తమ లక్షణాలతో నైతిక విలువలతో పెంచాలి



నగరం, మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు బాలల పెంపకంపట్ల శ్రద్ధ వహిస్తూ, కుటుంబ స్థాయిని ఆర్థికంగా బలోపేతం చేస్తూ, బాలలను ఆదర్శవంతంగా ఉత్తమ లక్షణాలతో నైతిక విలువలతో పెంచాలని నగరం గ్రామ సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ అన్నారు. గురువారం స్థానిక సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో బాలలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టేందుకు నిర్మాణాత్మకమైన కార్యాచరణ రూపొందించేందుకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాలల పోర్నోగ్రఫీ చూస్తున్నవారిని గమనించేందుకు నిరంతరాయంగా ప్రత్యేకమైన వ్యవస్థ పని చేస్తోందని, ఫలితంగా బాలల లైంగిక వేధింపులకు చెందిన వారి వీడియోలు చూసేవారికి కఠినమైన శిక్ష వుంటుందని పలువురు హెచ్చరించారు. తొలుత కుట్టు శిక్షణా కేంద్రం బాలికలు చైతన్య గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో సిఫార్డు సంస్థ జిల్లా కోఆర్డినేటర్ అడుసు మల్లి ప్రభాకరరా వు, ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా సభ్యుడు బడు గు కిషోర్‌బాబు, బాపట్ల, కర్లపాలెం, నగరం, నిజాంపట్నం, రేపల్లె మండలాల కో ఆర్డినేటర్లు సరిత, కిషోర్, నాగేశ్వ రరావు, నాగేంద్ర, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ



కర్లపాలెం,మేజర్‌న్యూస్: పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీ క్షల్లో మంచి మార్కులు సాధించాలని ప్రముఖ సమాజ సేవకులు మోపర్తి జాన్ కోరారు. గురువారం మండల పరిధిలోని పేరలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 60 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ అందజేశారు. ఈ కార్యక్ర మానికి పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు యు. అపర్ణ అధ్యక్షత వహించగా మోపర్తి జాన్ మాట్లాడుతూ చదువు ద్వారానే పేదరికాన్ని నిర్మూలించవచ్చు నన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదవి మంచి మార్కులు సాధించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు బాగాచదివి మంచి మార్కులు తెచ్చుకుంటే పాఠశాలకు మంచి పేరు రావడంతో పాటు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, చదివించిన తల్లిదండ్రులకు మంచి బహుమతి ఇచ్చి నట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్ర మం లో మిషన్స్ డైరెక్టర్ స్టీవ్ కొలిన్స్, ఉపా ధ్యాయులు ఎం .శ్రీనివాసరాజు, సి.హెచ్ నాగ బసవయ్య, తిరుపతిరావు, పి .రా జు, రమేష్, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణ మెయిన్ రోడ్‌లో గురువారం జనసేన పార్టీ గిద్దలూరు నియోజకవర్గం ఇంఛార్జి బెల్లంకొండ సాయిబాబు ఆదేశాల మేరకు జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా వేడు కలు జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు ఆధ్వ ర్యంలో బేస్తవారపేట టౌన్ బస్ స్టాండ్ పరిధిలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భం గా ఇంఛార్జి బెల్లంకొండ సాయిబాబు మాట్లాడుతూ పార్టీ అవిర్భ దినోక్షవం జరుపుకోవడం చాలా ఆనం దంగా ఉంది అని, పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రజల కోసం టీడీపి, బీజేపీతో కలిసి ఉమ్మడిగా 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ప్రజలంద రూ కూటమి అభ్యర్థులను అఖండ మెజారి టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యంగా మన గిద్దలూ రులో మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. బృం దావ నం ఫంక్షన్ హాల్‌లో 2024 ఎన్నికల్లో టిడిపి, బీజేపీల నాయకులు, కార్యకర్తలతో కలిసి విజయమే లక్ష్యంగా ఎలా కలిసి పని చేయాలి అనే దాని మీద వివిధ స్థాయి నాయకుల కలిసి సమావేశం నిర్వహిం చారు. కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి లంకా నరసిం హారావు,జిల్లా సంయుక్త కార్యదర్సులు కె.బాల రంగ య్య, గజ్జలకొండ నారాయణ, బేస్తవారపేట మండల అధ్య క్షుడు ముంతల మధు సుదన్ రెడ్డి, కార్యదర్శి ఇళ్ళూరి అనిల్, సంయుక్త కార్యదర్శి దూదేకుల హుస్సేన్, దుమ్మని చెన్నయ్య, వెంకట స్వామి, నారా ప్రసాద్, టీడీపి మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి టిడిపి సీని యర్ నాయకులు, పూనూరు భూపాల్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు బీసు అరుణ్ కుమార్, కంభం మండల అధ్యక్షుడు తాడిశెట్టి ప్రసాద్, ఉదయగిరి మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి లోకేష్, టీడీపి నాయకులు నరసింహ, ఖేతం శ్రీను, రాచర్ల మండల అధ్యక్షుడు అలిశెట్టి వెంకటే శ్వర్లు, ఉద'య గిరి వెంకటేశ్వర్లు, అర్ధవీడు మండల అధ్యక్షుడు కల గొట్ల అల్లురయ్య, శ్రీపతి కృష్ణయ్య, బైర శేషాద్రి, వీర నాల గోపాల్, చట్టి శ్రీను, సంగతల శ్రీను, పవన్, నాగేశ్వర రావు, రంగయ్య, బన్నీ పాల్గొన్నారు.



**మార్కాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

జిల్లా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యా లయం నందు జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు మార్కా పురం పట్టణ జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీని వాసులు జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జనసేన నాయకులు ఐతా సుబ్బిశెట్టి, దుగ్గి రామిరెడ్డి, మట్టం శ్రీను, ఇ.పిచ్చయ్య, ఇ.శ్రీను, ఖాజా వలి, ఇ.వెంకట్, బెల్లంకొండ రామక్రిష్ణ, పగడాల ఆది నారాయణ, చాబోలు ఫణీంద్ర, నగలపాటి రమణ, శివ సింగ్, ఈర్లపాటి సుబ్బారావు, వన్నెబోయిన బ్రహ్మ ం, సునీల్, బెల్లంకొండ తేజ, జనసేన వీరమహిళలు పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, పూజా లక్ష్మీ, బొందిలి బాల బాయి, నరసమ్మ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేరలిపాడులో పోషకాహార పక్షోత్సవాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి పాడు పంచాయితీలో పేరలిపాడు-2 అంగన్వాడీ కేంద్రం లో పోషకాహర పక్షోత్సవాలు గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా 0-6 సం? ల పిల్లల ఎత్తు బరువులు తీసి వారి పోషణ స్థాయి గురించి తల్లులకు అవగాహన కల్పించారు . గర్భవతులు,బాలింతలకు పోషకాహారం విలువలు గురించి ఎంపీపీ యారం వనజ వివరించారు. అనంతరం బాలామృతంతో వంటకాలు నిర్వహించి దాని విశిష్టతను వివరించారు. తల్లిపాలు తర్వాత అంతటి అమృత తుల్యమైన ఆహారం బాలామృతం మాత్రమేనని వివరించారు .పౌష్టికాహారం కోసం తప్పనిసరిగా పిల్లలకు బాలామృతం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కాగిత కరుణకుమారి ఐసీడీస్ సూపర్వైజర్ ఎం. నాగమల్లేశ్వరి, సెక్రటరి కాంచన , స్కూల్ టీచర్ పి. మౌనిక , యం ఎల్ హెచ్ పి రమణ , మహిళా కార్యదర్శి పద్మజ , ఆశా వర్కర్లు , అంగనవాడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యమే ఐసిడిఎస్ లక్ష్యం - చేబ్రోలు శైలజ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మం డలం కంకట పాలెం గ్రామంలో హైస్కూల్ నందు గల అంగన్వాడి సెం టర్ నందు చిరుధాన్యాల ద్వారా పోష కాహారంపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పోషణకు గురైన పిల్లల ఎత్తులు, బరువులు కొలతలు వేసి నిర్ధారించడం, లోప పోషణకు గురైన పిల్లల తల్లులకు మరియు రక్తహీనతకు గురైన గర్భవతులకు బాలి ంతలకు అవగా హ న కల్పించడం, బాలా మృతంతో వంటకాలు తయారు చేసి తల్లులకు అవ గాహన కల్పించుట తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ప్రాజెక్ట్ సిడి పిఓ శైలజ, నరసా యపా లెం సెక్టార్ సూపర్వై జర్ త్రివేణి, అంగ న్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు లబ్ధిదారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 17న టీడీపీ -జనసేన -బీజేపీ కూటమి సభను విజయవంతం చేయండి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఈ నెల 17వ తేదీ చిలక లూరిపేట మండలం బొప్పూడి గ్రామంలో జరుగు టిడిపి, జనసేన, బిజెపి కూటమి సభకు జన సమీకరణ, ప్రజా రవాణా ఏర్పాట్ల గురించి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో ప్రణాళిక సమావేశం జరిగింది. ఈ సమావేశంకు మద్దిపా డు మండల పరిశీలకులుగా నియమితులైన చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నుంచి విచ్చేసిన షేక్ మొహిద్దీన్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్యదర్శి షేక్ సుభానీ, వేటపాలెం మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ లాలా అహ్మద్ నియమితులయ్యారు. వారు గురు వారం మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబుతో, మండల తెలుగుదేశం నాయకులతో చర్చిం చారు. మండలం నుండి 25 బస్సులు, 50 కార్లలో ప్రజలని తరలించి విజయవంతం చేయాలని నిర్ణయిం చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్తనపల్లి రామలింగయ్య, సీతారాం పురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ గోపీచంద్, కాకర్ల విజయ్, దాట్ల వేణురాజు, రావిపాటి శేషయ్య, కొప్పోలు అంకమ్మ రావు, చింతల శ్రీను, ఐటీడీపీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సజావుగా సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్





కనిగిరి, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రి క ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నిక లు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం కని గిరి రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నియమించిన నియోజక వర్గ స్థాయి సెక్టార్ ఆఫీసర్స్, నోడల్ అధికారులతో సమావేశమై, ఎన్ని కల నిర్వహణలో నోడల్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులపై సమీక్షిం చారు. ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకొని అందుకనుగుణంగా బాధ్యత తో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్, సెక్టార్ ఆఫీసర్స్, నోడల్ అధికా రులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మీడి యాతో మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా అవసరమైన ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే కనిగిరి నియోజక వర్గానికి సంబంధించి ఇంట ర్మీడియట్ స్ట్రాంగ్ రూమ్ ఎర్పాటు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్స్ ఏర్పాట్లకు సంబంధించి స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణలో ఓటర్ జాబిత కీలకమని, వివిధ రాజకీయ పార్టీల నుండి, ప్రజల నుండి ఓటర్ జాబిత పై వచ్చిన ఫిర్యాదులను నియోజక వర్గాల వారీగా క్షుణ్ణంగా పరిశీలించి క్లియర్ చేయడం జరుగుచున్నదన్నారు. ఎన్నికల నిర్వహ ణలో భాగంగా సెక్టార్ ఆఫీసర్స్‌కు, నోడల్ అధికారులకు అవసరమైన శిక్షణ తొలివిడతగా ఇవ్వడమైనదన్నారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజక వర్గానికి సంబంధించి ఇంటర్మీయట్ స్ట్రాంగ్ రూములు ఏర్పాటు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాల పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, కనిగిరి పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, అడిషనల్ ఎస్పీ శ్రీధర్ రావు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ విశ్వేశ్వర రావు, కనిగిరి నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి జాన్ ఇర్విన్ పాలపర్తి, నియోజక వర్గానికి సంబందిం చిన సెక్టార్ ఆఫీసర్స్, నోడల్ అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం స్థాపించిన పార్టీ జనసేన





రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల శ్రేయసు కోసం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించి ఎంతో కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జిఎస్)అన్నారు. గురువారం జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఎగరవేసి కేక్ కట్ చేసారు. అనంతరం జి ఎస్ మాట్లాడుతూ పేదల ప్రక్షాళన నిలబడి పేదల అభ్యున్నతి కొరకు నిరంతరం శ్రమిస్తున్నారని వీరి కష్టాన్ని గుర్తించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి బల్లపర్చిన అభ్యర్థులను గెలిపించి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుం దని వీటిని అధిగమించేందుకు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ బిజెపి నాయకత్వం ఈ అవినీతి పరిపాలన అంతం చేయడానికి కంకణం కట్టుకున్నారని రాష్ట్ర ప్రజలు ఈ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని అదేవిధంగా నియోజకవర్గంలో మరోసారి హ్యాట్రిక్ సాధించేందుకు స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలబడుతున్నారని ఆయనను అఖండ మెజార్టీతో గెలిపించుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుకోవడానికి ప్రతి ఓటరు తమ వంతు తాముగా కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్, రాష్ట్ర నాయకులు పంతాని మురళీధరరావు, మెండు సుబ్బారావు, గిరిధర్ , జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం



రేపల్లె, మేజర్‌న్యూస్: సీఎం సహాయ ని ధి కార్యక్రమం పేదల పాలిట వరంగా మారిందని రాజ్యసభ సభ్యులు మోపి దేవి వెంకటరమణారావు అన్నారు గురు వారం స్థానిక ఎంపీ కార్యాలయంలో మండల పరిధిలోని చెన్నుపల్లి వారి పాలె ం గ్రామానికి చెందిన ధూళిపాళ్ల శోభన్ బాబుకు 56000 సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు అనంతరం మోళ్ల గుంట గ్రామానికి చెందిన విశ్వనాథపల్లి శ్రీనివాసరావు కుమారుడు సదువు నిమిత్తం 50 వేల రూపాయల వ్యక్తిగతం గా సహాయాన్ని అందజేశారు ఈ సంద ర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆర్థికంగా చితకపో యిన వారికి సీఎం సహాయ నిధి ఎంత గానో ఉపయోగపడుతుందని తద్వారా వారి ఆర్థిక పరిస్థితి అప్పులు ఊర్లోకి వెళ్లకుండా కొంతవరకు ఉపశమనం కలుగుతుందని ఎంపీ తెలిపారు విశ్వ నాథపల్లి శ్రీనివాసరావు కుమారిని చదు వు నిమిత్తం రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానని గతంలో మాటిచ్చి ఇప్పటికి మూడు పర్యాయము లు అందించమని నాలుగో పర్యాయం కూడా అందించి అతని విద్యాభివృద్ధికి కృషి చేశామని తెలిపారు తన వంతు తానుగా ప్రతి ఒక్కరికి సహాయం చేయా లని దృక్పథంతోనే రాజకీయాలలో కి వచ్చానని తద్వారా సేవ చేస్తూ రాజకీ య రంగంలో రాణిస్తున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో చెన్నుపల్లి వారి పాలెం మాజీ సర్పంచ్ ధూళిపాళ్ల పుల్లారావు బాపట్ల జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు చిత్రాల ఒబేద్ పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు ప్రేరణ తరగతుల వేదిక



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: లక్ష్యాత్మకంగా కృషి చేయటం ద్వారా రానున్న పరీక్షలలో ఫలితాలు ఉన్నతంగా సాధించి తల్లిదండ్రుల కలను సాకారం చేయాలని వెల్లటూరు పాఠ శాల మాజీ ప్రధానోపాధ్యాయులు కనపర్తి నిరీక్షణ రావు విద్యార్థులకు తెలిపారు.గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లటూరు నందు పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతుల వేదిక నిర్వహించబడింది.ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణకు మారి అధ్యక్ష వహించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన నిరీక్షణ రావు మాట్లాడుతూ మరో నాలుగు రోజుల్లో పబ్లిక్ పరీక్షలను ఎదుర్కోబోతున్న 90 మంది పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ సమాజంలో ప్రయోజకు లుగా మారటానికి రకరకాల వృత్తి విద్యలను అభ్యసించ డానికి పదవ తరగతి ఫలితాలు పాస్పోర్ట్ వంటివని,కృషితో నాస్తి దుర్భిక్షం అన్నట్టుగా కష్టపడే వాడికి సార్థకత లభిస్తుం దని, పాఠశాలకు మంచి పేరు తెచ్చే విధంగా ప్రతి విద్యార్థి శ్రమించి మంచి ఫలితాలు పొందాలని కోరారు. కార్యక్రమ ంలో విద్యా కమిటీ చైర్మన్ చందు సాంబశివ రావు,కే కుటు ంబరావు,కే శివ రామకృష్ణ,రెడ్డి సుధాకర్,ఎస్టేట్ బాబు, సమాజంలో ప్రయోజకులుగా మారటానికిరకరకాల వృత్తి విద్యలను అభ్యసించడానికి పదవ తరగతి ఫలితాలు పాస్పో ర్ట్ వంటివని,కృషితో నాస్తి దుర్భిక్షం.. అన్నట్టుగా కష్ట ప డే వాడికి సార్థకత లభిస్తుందనిపాఠశాలకు మంచి పేరు తెచ్చే విధంగా ప్రతి విద్యార్థి శ్రమించి మంచి ఫలితాలు పొం దాల ని కోరారు.కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చందు సాం బశివరావు,కే కుటుంబరావు,గుర్రం మురళీమోహన్ తదిత రులు పాల్గొన్నారు.ఈ వేదికలో గ్రామానికి చెందిన దాతలు కంచర్ల నిర్మల బాబు,కంచర్ల సుజాత ద్వారా 90 మంది వి ద్యార్థులు పరీక్షా సామాగ్రి కిట్స్ ను బహుమతిగా పొంద డం జరిగింది.ఈ కిట్స్ నందు ఎగ్జామ్ రైటింగ్ ప్యాడ్స్, ఇన్స్రు మె ంటల్ బాక్స్ లు,వాటర్ బాటిల్ తదితర వినియోగ వస్తు వులురూ 10 వేల విలువ కలిగినవి అందించడం జరిగింది.

## నూతన సచివాలయం ప్రారంభం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దపులి వర్రు గ్రామంలో నూతన సచివాలయ భవనాన్ని గురు వారం వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక బాబు,మాజీ శాసనసభ్యులు దేవినేని మల్లికార్జునరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి అశోక బాబు మాట్లాడుతూ మండల కేంద్రకార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా జగన్మోహన్ రెడ్డి ప్రతి గ్రామంలో సచివాలయాలను ఏర్పాటు చేసి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ప్రతి గ్రామంలో ప్రజల కోసం సచివాలయాలు, రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలు, విద్యార్థులకు మంచి విద్యను అందించే దిశగా నాడు నేడు పేరుతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది చరిత్ర సృష్టించారని అశోక్ బాబు అన్నారు.ప్రతి ఒక్కరూ జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించి మరల గెలిపిస్తే అభివృద్ధిలో సంక్షేమంలో మరింత ముందుకు తీసుకువెళతారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలా ఉషారాణి రమేష్,ఎం పి పి దావూరి వెంకట కుమారి, జడ్పిటిసి తిరువీదుల ఉదయ భాస్కరి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.






# నిబద్ధతకు నిదర్శనం నాగేశ్వరరావు



టిడిపి కందుకూరు అసెంబ్లీ అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావు

ఇంటూరి నాగేశ్వరరావు నాయకత్వానికి బలం చేకూర్చిన అధిష్టానం

నాగేశ్వరరావుకు నీరాజనం పడుతున్న పట్టణ వాసులు

గ్రామాల్లోనూ నాగేశ్వరరావు నాయకత్వానికే జై అంటున్న ప్రజలు

పట్టణంలోని దేవాలయాల్లో నాగేశ్వరరావు పూజలు

ముస్లీంల ఆధ్వర్యంలో కేక్ కటింగ్

నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు

**నిజాయతీగా శ్రమిస్తే ఫలితం అదే వస్తుందని నిరూపణ అయ్యింది. రాజకీయాల్లో ప్రజల మనస్సును గెలవాలంటే నిబద్ధతగా ఉండాలి అదే పాటించారు.. పట్టణమైన, పల్లె అయిన ఊరువాడా తేడా లేకుండా నేనున్నానే భరోసా ఇచ్చారు.. కష్టమొచ్చిన ఇంటికి వెళ్లి పలకరించారు.. ప్రజల యోగక్షేమాలను తెలుసుకున్నారు.. ప్రతి ఒక్కరినోట బాగా కష్టపడుతున్నాడు.. ప్రతి ఒక్కరిని పలకరిస్తారు.. అదే ఆయనకు ప్రజారక్షగా మారింది.. ఎన్నో అవాంతరాలు.. అనుక్షణం దుష్ప్రచారాలు.. ఎక్కడా వెనకడుగు వేయకుండా కందుకూరు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పని చేయడంతో నేడు కందుకూరు తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావును టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించడంతో కందుకూరులో టిడిపి పసుపు జెండా ఎగరవేస్తుందనే సంకేతాలు స్పష్టమౌతున్నాయి.**

సూర్యప్రతినిధి, ఒంగోలు

తెలుగుదేశం పార్టీ కందుకూరు నియోజవకర్గం అసెంబ్లీ అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావును టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించడంతో కందుకూరు నియోజకవర్గం టిడిపిలో జోష్ పెరిగింది. టిడిపి ఇన్‌చార్జ్‌గా నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అనుక్షణం టిడిపి అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి వారితో మమేకమయ్యారు. రెండేళ్ల నుంచి ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాలో ఎక్కడ జరగని విధంగా అధిష్టానం అందించిన సహకారంతో పార్టీ పెద్దల సూచనల మేరకు నిరంతరం ప్రజల వద్దకు వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవశ్యకత, కలిగే మేలును వివరించడంలో సఫలీకృతం అయ్యారు. సాంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా నాయకుడంటే పెత్తనం చేయడం, ఎత్తిపొడుపులు చేయడం కాకుండా ప్రజల సమస్యలు, వారి కష్టాలను తెలుసుకొని వారికి అండగా ఉండాలనే విధంగా నాగేశ్వరావు ప్రజల మనస్సులను గెలుచుకున్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి పార్టీ కార్యక్రమాలను గత రెండేళ్ల నుంచి నిబద్ధతతో నిర్వహించి కందుకూరును టిడిపికి కంచుకోటగా చేయడం వలన నాగేశ్వరరావు శ్రమ, కృషిని గుర్తించిన చంద్రబాబునాయుడు ఆయనకు



కందుకూరు అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించారని పార్టీ సీనియర్లు అంటున్నారు. రాబోయే రోజుల్లో కందుకూరు టిడిపి అడ్డాగా మారేందుకు సంకేతాలు కనిపిస్తున్నాయని పార్టీని నమ్ముకొని నిబద్ధతతో పనిచేసే వారికి ఫలితం ఉంటుందని నాగేశ్వరరావు పట్ల ప్రజలు అంటున్నారు.

## కందుకూరు టిడిపిలో జోష్

ఇంటూరి నాగేశ్వరరావును కందుకూరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించడంతో కందుకూరు నియోజకవర్గంలోని టిడిపిలో జోష్ పెరిగింది. అభ్యర్థిగా ప్రకటన రాగానే నాగేశ్వరరావు వల్లూరమ్మ గుడిలో పూజలు నిర్వహించారు. సింగరాయకొండ హైవే వద్ద పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఓగూరు, వాసనగర్‌లో పూజలు నిర్వహించారు. పట్టణంలోని జుమ్మా మసీదు వద్ద ముస్లీంలు ఐటిడిపి నియోజవకర్గం అధ్యక్షుడు షేక్ మున్నా ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని అంబేడ్కర్, ఎన్‌టిఆర్, పూలే, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంకమ్మతల్లి ఆలయంలో పూజలు నిర్వహించారు.






# ఎన్నికలకు సన్నద్ధం కావాలి

### అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి కూటమి గెలుపునకు కృషి చేయాలి

### బిజెపి ఒంగోలు పార్లమెంట్ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవంలో గుజరాత్ మంత్రి పూర్ణేష్ మోడి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రానున్న ఎన్నికలు బిజేపి శ్రేణులు సన్నద్ధం కావాలి, అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని గుజరాత్ రాష్ట్ర మంత్రి పూర్ణేష్ మోడీ పిలుపునిచ్చారు. గురువారం ఒంగోలులో భాగ్యనగర్ 1వ లైన్‌లో బిజెపి ఒంగోలు పార్లమెంట్ ఎన్నికల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వికజిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వడ్డెర సంఘం నాయకులతో మాట్లాడుతూ వడ్డెరలు చాలా కష్ట జీవులని, మట్టి తవ్వే దగ్గర నుండి గ్రానైట్ ఇళ్లు నిర్మించటంరాళు ్ళ కొట్టటం లాంటి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇప్పుడు అన్నీ పనులకు మిషనరీలు రావటం వలన వారు ఇబ్బంది పడుతున్నారని, మోడీ వీరిపైన సానుభూతితో అనేక పథకాలు ప్రవేశపెట్టినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయటం లేదని విమర్శించారు. ప్రతి ఒక్కరూ విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 కులాల చేతి వృత్తులు వారు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. రాబోవు సాధారణ ఎన్నికలలో బిజెపి మద్దతుగా నిలవాలని కోరారు. బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ నూతన జిల్లా పార్టీ కార్యలయం ప్రారంభించుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, ఒంగోలు పార్లమెంటు కన్వీనర్ సెగ్గెం శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరసనగండ్ల శ్రీనివాసరావు, నిడమానూరి కల్యాణ్ చక్ర వరి, కొమ్మి నరసింహారావు, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, శాసనాల సరోజినీ, ఎఫ్ శివాజీ యాదవ్, రవిశంకర్, సురేంద్రరెడ్డి, వడ్డెర సంఘం నాయకులు కుంచాల శ్రీనివాసరావు, తన్నీరు శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఢీ కొట్టేందుకు సంసిద్ధం

**టిడిపి రెండో జాబితాలో కందుకూరు, మార్కాపురం, గిద్దలూరు అభ్యర్థుల ప్రకటన**

**కందుకూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావు, మార్కాపురం అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డి, గిద్దలూరుకు ముత్తుముల అశోక్‌రెడ్డి**

**ఉమ్మడి ప్రకాశం పది నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థుల ప్రకటన పూర్తి**

**టిడిపి గెలుపు లక్ష్యంగా కదులుతున్న టిడిపి శ్రేణులు**

సూర్యప్రతినిధి, ఒంగోలు





ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు టీం సంసిద్ధం అంటుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రెండు నియోజకవర్గాలు మినహా పది నియోజకవర్గాలలో అభ్యర్థుల ప్రకటనను టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పూర్తి చేశారు. తాజాగా విడుదల చేసిన రెండో జాబితాలో ఉమ్మడి ప్రకాశంలోని కందుకూరు, మార్కాపురం, గిద్దలూరు టిడిపి అభ్యర్థులను చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో ఢీకొట్టేందుకు ప్రజాబలం కలిగిన నాయకులను రంగంలోకి దించింది.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన రెండు జాబితాల్లో ఉమ్మడి ప్రకాశంలోని మూడు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థులను గురువారం ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ కందుకూరు అసెంబ్లీ అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావు, మార్కాపురం అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు అభ్యర్థిగా ముత్తుముల అశోక్‌రెడ్డిను ప్రకటించారు. ఇప్పటికే ఉమ్మడి ప్రకాశంలో ఏడు స్థానాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఉమ్మడి ప్రకాశంలో 10 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల ప్రకటనను టిడిపి పూర్తి చేసింది. త్వరలో దర్శి, చీరాల అభ్యర్థులను కూడా కూటమి ప్రకటించనుంది.

## సంబరాల్లో తమ్ముళ్లు

రెండో జాబితాలో మార్కాపురం, కందుకూరు, గిద్దలూరు నియోజకవర్గాల అసెంబ్లీ అభ్యర్థులుగా కందుల నారాయణరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రకటించడంతో ఆయా ప్రాంతాల్లో సంబరాలు అంబరాన్ని అంటాయి. టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావడంతో వారి సమక్షంలో టిక్కెట్లు పొందిన అభ్యర్థులు ఆ ప్రాంతాల్లో ర్యాలీలు, దైవదర్శనాలు చేసుకున్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి టిడిపి కార్యకర్త పని చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# తెలుగుదేశంలోకి కొనసాగుతున్న వలసల పర్వం

### ఇడుపులపాడు వైసిపి గ్రామ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ రంగయ్య చేరిక

### సమన్వయంతో పని చేయండి: ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్:తెలుగుదేశంపార్టీలోకి వలసల పర్వం జోరందుకుంది ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన అభివృద్ధి సంక్షేమ పనులకు ఆకర్షితులై ప్రతినిత్యం వందలాదిమంది తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. గురువారం ఇడుపులపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వైసీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోరంట్ల రంగయ్య చౌదరి ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వాటిలో చేరిన వారిలో వైసిపి సీనియర్ నాయకులు బలబద్ర నాగేశ్వరరావు, పులిపాటి భూషణం, యువత అధ్యక్షుడు చెరుకూరి లక్ష్మయ్య, బండారు చిన్న పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలేరు రామకృష్ణ, పేర్ని బాపయ్య తదితరులు పాల్గొన్నారు.

### పెద్దగంజాం గ్రామం నుంచి...

పెద్దగంజం గ్రామం పల్లెపాలెం, యానాది కాలనీ నుంచి 72 కుటుంబాల వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత రాష్ట్ర రైతు ఆర్గనైజ్ సెక్రెటరీ ఆసోది సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో వైసీపీ సీనియర్ నాయకులు నాయుడు ఏసురత్నం, కొక్కిలిగడ్డ ఏడుకొండలు, అవనిగడ్డ మస్తాన్, పలమాల వెంకటరావు, కొక్కిలిగడ్డ బాబులు (బుల్లి)లతో పాటుపలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే ఎస్టీ కాలనీ దేవా, చలంచర్ల ఆదినారాయణలతో పాటు పలువురు నాయలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాగుంట ఒంగోలుకు రాక

ఒంగోలు, మేజర్‌న్యూస్ :నేడు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సాయంత్రం 5 గంటలకు నగరంలోనిరామ్‌నగర్ రెండో లైన్‌లోని మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 6 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.7గంటలకు కార్యాలయంలో మాగుంట కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.16వ తేదీన ఉదయం 8 గంటలకు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. 11 గంటలకు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 4 గంటలకు ఉండవల్లిలోని నారా వారి నివాసంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమోంలో మాగుంట అభిమానులు, మాగుంట రాఘవరెడ్డితో కలిసి తెలుగు దేశం పార్టీలోకి చేరుతారని తెలియజేశారు.

# రేపటి భవిష్యత్తుకు ఓటు కీలకం

మీ చేతుల్లోనే సమర్ధవంతమైన నేతను ఎన్నుకునే అవకాశం

ఒకసారి ఆలోచించి ఓటు వేయండి

అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా

కష్టపడి ఉన్నత స్థానానికి చేరా..

వీరగంధం శ్రీనివాస డిగ్రీ కళాశాల ఫస్ట్ టైం ఓటర్స్‌తో తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి





పర్చూరు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమని, ప్రతి ఒక్కరు ఓటును వజ్రాయుధంలో ఉపయోగించి సమాజాభివృద్ధికి కృషి చేసే వ్యక్తులను ఎన్నుకోవాలని, పర్చూరు నియోజకవర్గంలో మౌలిక వసతులు, మెరుగైన సమాజం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశానని తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం మార్టూరులోని వీరగంధం శ్రీనివాస డిగ్రీ కళాశాలలో, వారియర్స్ ఆధ్వర్యంలో 2024 ఎన్నికల్లో తొలిసారి ఓటుహక్కు వినియోగించేందుకు సిద్ధంగా ఉన్న విద్యావంతు లైన యువతీ యువకులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఒక ఓటు సమాజ స్థితిగతులను మారుస్తుందని, మొదటిసారి ఓటు వేసే యువతరం సమాజాభివృద్ధికి భావితరాల భవిష్యత్తు కోసం సమర్ధవంతమైన నేతను ఎన్నుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని అనుభవం, ముందుచూపు, సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులను ఎన్నుకొని మన బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఒక్క ఛాన్స్ పేరుతో సీఎం జగన్ ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లుగా అరాచకం విధ్వంసం దోపిడి తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్రాభివృద్ధితో పాటు యువత భవిత ఉజ్వలంగా ఉంటుందన్నారు. దూర దృష్టి కలిగిన సీఎం నేడు రాష్ట్రానికి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వీరగంధం శ్రీనివాసరావు, రావి అంకమ్మ చౌదరి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొగడదండ రవికుమార్, మార్టూరు మండలం వాణిజ్యభాగం అధ్యక్షుడు కన్నెగంటి శ్రీనివాసరావు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు ఫారుక్, టిఎన్ఎస్ఎఫ్ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ముప్పా శరత్చంద్ర, శ్రీనివాసరావు, సుబ్బు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గిరిజనుల బలోపేతమే తెదేపా లక్ష్యం

ఎస్టీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు

గిరిజన అభ్యున్నతికి తెలుగుదేశం కృషి

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు

ప్రతి కుటుంబానికి అండగా ఉంటా

గిరిజన ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశంపార్టీ బాపట్లపార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి





పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో గిరిజనుల బలోపేతం లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ పని చేస్తుందని రానున్న రోజుల్లో గిరిజనులను ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం చేయడమే తమ పార్టీ కృషి చేస్తుందని బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో గిరిజనులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ గిరిజనులకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మౌలిక వసతులు కల్పనకు విశేష కృషి చేశామని గుర్తుచేశారు. అన్ని యానాది, లంబాడి, చెంచు, కోయ, గిరిజన ప్రాంతాలలో రోడ్లు డ్రైన్లు మంచినీరు, ఇళ్ల నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలు అందించి వారిని ఆర్థికంగా ఆదుకున్నామన్నారు. ప్రతి ఒక్క పేదవాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గిరిజన ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేసేందుకు తెలుగుదేశంపార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రణాళిక రచించారన్నారు. ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు తిరుమల శెట్టి శ్రీనివాసరావు, పాలపర్తి కోటేశ్వరరావు, రాచూరి కుమార్, పొన్న రసు వెంకటేశ్వర్లు, పాలపర్తి శ్రీనివాసరావు, ఆవుల వెంకటేశ్వర్లు, కుంభ ప్రసాద్, సూర్యనాయక్, యందేటి కోటేశ్వరరావు, మల్ల వెంకటేశ్వర్లు, అద్దూర్ వెంకటేశ్వర్లు ఇండ్ల శ్రీనివాసరావు, బాబు నాయక్ పాల్గొన్నారు.



# టిడిపికి కంచుకోటగా 'ఒంగోలు'

ఎన్నికల సమీపిస్తున్న వేళ టిడిపిలోకి పెరిగిన వలసలు

ప్రతీ డివిజన్‌లో వైసిపికి క్యాడర్ దూరం

సైకిలెక్కుతున్న వైసీపి నాయకులు, కార్యకర్తలు

పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలుకుతున్న అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు టిడిపికి కంచుకోటగా మారనుంది. ఎన్నికల సమీపిస్తున్న వేళ టిడిపిలోకి వలసలు అత్యధిక స్థాయిలో పెరిగాయి. ప్రతీ డివిజన్‌లో వైసిపికి ఎదురు దెబ్బ తగులుతూనే ఉంది. వైసిపికి క్యాడర్ దూరమౌతోంది. ప్రతీ రోజు ఏదొక డివిజన్‌లో వైసిపి నాయకులు, కార్యకర్తలు పార్టీని వీడి సైకిలెక్కుతున్నారు. వారికి పార్టీ కండువాలు కప్పి దామచర్ల జనార్ధన్ సాదరంగా ఆహ్వానం పలుకుతున్నారు. టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని దామచర్ల వారికి దిశా నిర్దేశం చేస్తున్నారు.

**50 డివిజన్‌లో....**

గురువారం సాయంత్రం ఒంగోలు నగరంలోని 50వ డివిజన్ పరిధిలోని జయప్రకాశ్ కాలనీ నందు డివిజన్ చెందిన వైసీపీ నాయకులు మేడం దివ్య ప్రకాష్, పాలపర్తి సాయి కృష్ణ, జగన్నాధం శ్రీను, నాంపల్లి సాయి కృష్ణ, మద్దిరెడ్డి వెంకటేశ్వరెడ్డిలు పార్టీని వీడారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో టిడిపిలోకి చేరారు. వారితో పాటు వచ్చిన అనుచరులు సుమారుగా 40మందికి దామచర్ల పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు.

**21వ డివిజన్‌లో....**

ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో 21వ డివిజన్ దారవారితోటకు చెందిన వైసీపీ నాయకులు గుంజి నాగేంద్రబాబు, కుంచాల ప్రసాద్, కుంచాల సాయి, కుంచాల రామయ్య, బూర్సు శివకుమార్, తన్నీరు క్రాంతి, తమ్మిశెట్టి బంగారబాబులు టిడిపిలోకి చేరారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు సుమారుగా 46 మందికి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి జనార్ధన్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి బాబురావు, గుంజి నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఎంపీ మోపిదేవిని కలిసిన మహిళా విభాగం జనరల్ సెక్రటరీ



రేపల్లె, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జనరల్ సెక్రెటరీగా నియమితులైన మాజీ కౌన్సిలర్ రమాశాంతదేవి గురువారం రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రమా శాంత దేవి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గణేష్ లకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికలలో జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు తన వంతు తానుగా కృషి చేస్తానని అదేవిధంగా రేపల్లె నియోజకవర్గ అభ్యర్థి విజయానికి ముందుండి కృషి చేస్తానని తెలిపారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామా నికి చెందిన ఆర్యవైశ్య సామాజిక వర్గాని కి చెందిన 5 కుటుంబాల వారు తెలు గుదేశం పార్టీని వీడి"మద్దుల గిరిధర్ మరియు మద్దులు రాంప్రకాశ్ (వేమూ రు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు) ఆధ్వర్యంలో గ్రామ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భం గా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు సమక్షంలో చేరారు.పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి సాధనం గా ఆయన ఆహ్వానించారు.ఈ సందర్భం గా ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, వేమూరు నియోజకవర్గంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలి పిలుపునిచ్చారు.

**పార్టీలో చేరినవారు**

మద్దుల శివరామసుబ్రహ్మణ్యం,మద్దుల వాసు, తూను గుంట్ల శ్రీనివాసరావు,పేర్ల రంగారావు,కోట దుర్గాప్రసాద్ లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మె ల్యే దేవినేని మల్లికార్జునరావు, గ్రామ సర్పంచ్ ధారా రవికిరణమయి చన్న య్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు కుందేటి రమేష్, మండల వైస్ ఎంపీపీ కౌతరపు పిచ్చయ్య శాస్త్రి, ఎంపీ టీసీ కౌతరపు పద్మావతి,సూరేపల్లి పిఏసిఎస్ చైర్ పర్సన్ గోవర్ధనగిరిశేషాచల శ్రీనివాసరావు(చిన్న బుజ్జి), తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివే విద్యార్థులకు అద్భుతమైన అవకాశాలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: నేడు బయట సమాజంలో కష్టపడి చదివే విద్యార్థులకు అద్భుతమైన అవకా శాలు ఉన్నాయని కనుక విద్యార్థులు అందరూ చదువుని ఇష్టంతో కష్టపడి చదవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని బివి సుబ్బయ్య హైస్కూల్ కరస్పాండెంట్ బి.కోటిలింగం అన్నారు. గురువారం పేర్నమిట్ట బివి సుబ్బయ్య హైస్కూల్లో గురు వా రం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ నిర్వహిం చిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భ ంగా జరిగిన 10వ తరగతి ప్రీ పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, నృత్యం పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ కరస్పాంటెడ్ బి.కోటిలింగం, పాఠశాల ముఖ్య సలహాదారు వెంకటేశ్వరరావు, పూర్వ విద్యార్థి నల్లూరి కృష్ణారావు, మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ బి.రవి ప్రసాద్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లెక్చరర్ ఎస్.వి. సత్య నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపా ధ్యా యులు సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొ న్నారు.

# టీడీపీ జెండా ఎగురవేద్దాం





- రికార్డ్ మెజారిటీతో టీడీపీ విజయం
- ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో 200 కుటుంబాలు టీడీపీలో చేరిక
- రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ, నలుగురు వార్డు సభ్యులు టీడీపీలో చేరిక
- ఆకుపాటి వెంకటేష్‌కు అభినందనలు
- టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డాక్టర్ ఉగ్ర
- వగ్గంపలిల్లో 20 కుటుంబాలు
- పాపాయిపల్లెలో 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరిక

పామూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేయడమే మనందరి ధ్యేయం అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో 200 కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కందు కూరు జాతీయ రహదారి వద్ద నుంచి బైక్ ర్యాలీతో పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో నలుగురు వార్డు సభ్యులు 200 మంది వైసీపీ కార్యకర్తలు వైసిపి వీడి ఉగ్ర సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సంద ర్భంగా ఉగ్ర మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలు గుదేశం పార్టీకి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుం దని రానున్న ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపు ఖాయం అన్నారు. వగ్గంపలిల్లో 20 కుటుంబాలు పాపాయిపల్లెలో 50 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఆకుపాటి వెంకటేష్, ఆకుపాటి రమణయ్య, గుంటుపల్లి దశరథ రాములు, బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు(బెంగుళూరు) గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, షేక్.గౌష్ బాషా, మన్నం రమణయ్య, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, డివి మనోహర్ పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు: ఎంపీ మోపిదేవి



రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు చేపట్టారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. గురువారం నియోజకవర్గంలోని నిజాంపట్నం గ్రామానికి చెందిన శిఖినం మౌనిక రాష్ట్ర మహిళా వాలీబాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ క్రీడాకారునిగా 10 లక్షల బహుమతి సాధించిన క్రీడాకారిని రాజ్యసభ సభ్యులు ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ ఎందరో క్రీడాకారులు సరైన ప్రోత్సాహం లేక గ్రామాలకే పరిమితం అవుతున్నారని అలాంటి వారిని గుర్తించి రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ పోటీలలో నిలిపేందుకు జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా ఎందరో క్రీడాకారులను వారిలో ఉన్న సృజనాత్మకతను బయటికి తీసారని తద్వారా పలు విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆ క్రీడలకు సంబంధించిన రాష్ట్రస్థాయి జాతీయస్థాయి వారు దత్తత తీసుకొని ఆ క్రీడాకారులు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ ప్రోగ్రాం ప్రారంభించిన అన్ని వర్గాల వారిని ప్రోత్సహించేందుకు మాత్రమే ప్రవేశపెడుతున్నారని ఇలాంటి ముఖ్యమంత్రిని మరోసారి రాష్ట్రానికి ఎంపిక చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని ఆయన కోరారు.

# ప్రజా స్వామ్య పరిరక్షణకే కూటమి: నూకసాని బాలాజీ



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్య పరిరక్షణకే టిడిపి, జనసేన, బి.జె.పి కలసి ఎన్నికల రణ రంగానికి సిద్ధం అయినట్లు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ అన్నారు. దర్శిలోని టిడిపి కార్యాలయంలో గురువారం కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ అప్రజాస్వామ్య పాలన, రక్షస ప్రభుత్వంను గద్దె దించటానికి చరిత్రత్మక నిర్ణయం చంద్రబాబు తీసుకున్నారని అన్నారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయం శిరోధార్యం అని దానిని తూచ తప్పకుండ పాటించాలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవి కుమార్ మాట్లాడుతూ సైకో జగన్ రెడ్డి పరిపాలనను అస్త వ్యస్థము చేసి వ్యవస్థలాన్నిటిని నాశనం చేశారు అన్నారు. ఎ.పి.పి.ఎస్.సి పరీక్షలు‌సిన నిరుద్యోగులు జీవితాలతో చెలగాటం ఆడి వారి జీవితాలను నాశనం చేసాడని అన్నారు. ప్రతి యేటా ఇస్తామన్నా జాబ్ క్యాలెండర్, మెగా డి.ఎస్.సి ఇవ్వకుండా యువతను మోసం చేసారని అన్నారు. చివరికి టిడిపి హయాంలో ఇచ్చిన గ్రూప్ 1నోటిఫికేషన్ పోస్టులు కూడా జగన్ రెడ్డి అమ్ముకున్నాడు అని అన్నారు.ఉద్యోగాలు పేరుతో నిరుద్యోగలు దగ్గర నుండి కోట్లు రూపాయలు వసూలు ను వైకాపా నాయకులు చేశారు అన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసారని, 70శాతం పూర్తి అయిన పోలవరం ప్రాజెక్టను రివర్స్ టెండరింగ్ పేరుతో ఆటకేక్కించారాని అన్నారు. బడుగు, బలహీన వర్గాలు, ముస్లిమ్ మైనరాటి లను జీవితాలతో జగన్ రెడ్డి చెలగాటం ఆడరన్నారు. ఈ సైకో ప్రభుత్వాని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అరాచకా పాలన సాగిస్తున్న వైసీపీని గద్దె దించి టిడిపిని అధికారంలోకి తీసుకు రావటానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ నెల 17న చిలకలూరిపేట వద్ద జరుగు భారీ బహిరంగ సభను టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గం పరిశీలకులు బ్రహ్మం చౌదరి, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పరిశీలకులు శాసనల వీర బ్రహ్మం, మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, శివ కోటేశ్వరరావు, కూరపాటి శ్రీను, ఓబుల్ రెడ్డి, యాదగిరి వాసు, మాజీ యంపిపి మందలపు వెంకట రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాస్ రావు, రాష్ట్ర టిడిపి మహిళా కార్యదర్శి శోభ రాణి, కామేపల్లి శ్రీను, రమాదేవి, సుబ్బారావు, కాశయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట: వైయస్ఆర్ ఇంచార్జి దద్దాల



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసిపి ప్రభుత్వం మహి ళల ఆర్ధిక సంక్షేమాభివృద్ధికి పెద్దపీటవేసి మహిళా పక్షపాతి ప్రభుత్వంగా పేరుగాంచినట్లు కనిగిరి నియోజ కవర్గ వైసిపి ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. గురువారం సి.ఎస్.పురం పట్టణంలో నాలు గవ విడత వైయస్ఆర్ చేయూత చెక్కులను లబ్దిదా రులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో పాదయాత్ర సందర్భంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజాసమస్యలను తెలుసు కుని ఎన్నికల ప్రణాళికలో నవరత్నాలతో ప్రకటించి అధికారం చేపట్టిన వెంటనే ఒక్కొక్కటిగా అమలుచేసి అదేవిధంగా ఇచ్చిన హామీలను 99శాతం అమలుచేసి చరిత్రలో నిలిచేవిధంగా నవరత్న పథకాలతో పాటు సరికొత్త సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి దక్కుతుందని రానున్న ఎన్నికల్లో వైసిపికి ఓటువేసి అండగా నిలబడి ఆదరించి తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టడానికి ప్రతిఒక్కరు సహకరించాలని గెలిపించాలని అన్నారు. అనంతరం సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి వైయస్ఆర్ చేయూత చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.అనంతరం వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో దద్దాల,నాయకులు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ సమాజానికి వాలంటీర్లు చేస్తున్న సేవలు అభినందనీ యమని అదేవిధంగా రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు వివరించి వైసీపీ గెలుపుకు జగనన్న సైన్యం వాలంటీర్లు పనిచేయాలని వాలంటీర్ల సేవలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ వైయం ప్రసాదరెడ్డి(బన్నీ), మండల పరిషత్ అధ్యక్షుడు మూడ మంచు వెంకటేశ్వర్లు, మండల వైసీపీ అధ్యక్షుడు బి.వెంకటయ్య, మండల జెసియస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, వైసీపీ మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి(సర్పంచ్),వైసీపీ యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య, ఆంజనేయ దేవస్థానం చైర్మన్ యం. మొరార్జీ, దేవస్థానంల మాజీ ఛైర్మన్లు కమ్మనేతి సుబ్బ మ్మ వెంకటేశ్వర్లు, దుగ్గిరెడ్డి జయరెడ్డి, ఎంపిటిసిలు యం.ఆర్.నారాయణరెడ్డి, మితికాల ప్రభావతి గురవయ్య,హ్యూమన్ రైట్స్ డాక్టర్ షేక్ గౌస్ బాషా, సర్పంచుల సంఘం జిల్లా కార్యదర్శి బొట్లా చిరంజీవి, పలువురు సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయాల సిబ్బంది, వెలుగు సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, చేయూత లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం

చీరాల, మేజర్ న్యూస్: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏరియా హాస్పటల్‌లో గురువారం సూపరిటెండెంట్ డాక్టర్ సుభాషిణి ఆధ్వర్యంలో జనసేన మరియు బీజేపీ నాయకులు రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూపరిటెండెంట్ సుభాషిణి మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముందుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపి, వీర మహిళలు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, మామిడాల శ్రీనివాసరావు, గూడూరు శివ రాంప్రసాద్, హనుమకొండ కిషోర్, ధరణి గోపాలకృష్ణ, లాయర్ కస్తూరి, బసి పైదయ్య, లాయర్ కనపర్తి రామారావు, కారంపూడి పద్మిని, భాగ్యలక్ష్మి, జి కాళీక, గుద్దంటి భవాని తదితర జనసేన మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# క్రైస్తవ కళాకారుల ఆత్మీయ సమావేశం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త కరణం వెంకటేష్‌బాబు క్రైస్తవ కళాకారుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. నియోజకవర్గ క్రైస్తవ కళాకారుల ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించగా ముఖ్య అతిథిగా కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ కళాకారులుగా మంచి గుర్తింపు పొందాలని క్రైస్తవ సోదరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పిల్లి జక్రయ్య, సెక్రటరీ సునీల్‌బాబు, జాయింట్ సెక్రటరీ మన్నవ ఆనంద్‌పాల్, ట్రెజరర్ చింతా మల్లీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# తేనె టీగల పెంపకం చేపట్టాలి

చీరాల, మేజర్ న్యూస్: రైతులు తేనె టీగల పెంపకం చేపడితే జీవనోపాధి మెరుగుగా ఉంటుందని డాక్టర్ వి శ్రీనివాసరావు సూచించారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి మరియు బాపట్ల వ్యవసాయ కళాశాల సంయుక్త సౌజన్యంతో ప్రొటెక్టు సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని తోటవారిపాలెం గ్రామంలో గురువారం తేనె టీగల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు విధిగా తేనె టీగల పెంపక యూనిట్లు నెలకొల్పాలని సూచించారు. తేనెకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, ఉత్పత్తి తక్కువగా ఉన్నందున రైతులు తేనె టీగల పెంపకంపై ప్రత్యేక ధృష్టి సారిస్తే మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ఆర్ కోటేశ్వరరావు, డాక్టర్ చంగలరావు, ప్రొటెక్టు సంస్థ కోఆర్డినేటర్ శ్రీరాంమూర్తి, కార్యదర్శి చంద్రరెడ్డి, తదితర వ్యవసాయ కళాశాల పరిశోధకులు, రైతులు పాల్గొన్నారు.



# పదో తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ బాలికో న్నత పాఠశాల, గిద్దలూరు నందు ఈరోజు పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు మహోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలా నాగభూషణ్ రెడ్డి అధ్యక్షతన అత్యంత ఉత్సాహభరితంగా జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల కమిటీ చైర్మన్ యబాలు నాయక్, నగర పంచాయతీ



కమిషనర్ వి. శ్రీనివాసరావు, మార్గదర్శిని జిల్లా పర్యవేక్షకులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రామ్ భూపాల్ రెడ్డి హాజరై విద్యార్థులు పరీక్షలకు ఏ విధంగా సంసిద్ధులు కావాలనే విషయం గురించి వివరించారు. విద్యార్థులకు బోధించు సంబంధిత సబ్జెక్టు టీచర్స్ పరీక్షలలోని మెలకువలను గురించి విద్యార్థులకు వివరించారు. పదవతరగతి విద్యార్థులకు ఒంగోలులోని శ్రీ సరస్వతి జూనియర్ కళాశాల యాజమాన్యం వారు డొనేట్ చేసిన ఎగ్జామ్ ప్యాడ్స్ విద్యార్థులందరికీ పంపిణీ చేయడమైనది. విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా సాంస్కృత కార్యక్రమంలో పాల్గొని ఆనందించారు.

# రైతుల పోరాటానికి మద్దతుగా కిసాన్ మోర్చా నిరసన

కొండపి, మేజర్‌న్యూస్: ఢిల్లీలో జరుగుతున్న రైతు పోరాటానికి మద్దతుగా కొండపి సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కేజీ మస్తాన్ మాట్లాడుతూ 2021 డిసెంబర్లో రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈరోజు ఢిల్లీలో ప్రదర్శనకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. రైతాంగాన్ని హర్యానా సరిహద్దుల్లో నిలుపుదల చేయటం, రబ్బర్ బుల్లెట్లతో రైతులపై కేంద్ర ప్రభుత్వ బలగాలు కాల్పులు జరపటం దారుణమన్నారు. బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా భారతదేశ వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరపాలని పిలుపు మేరకు, కొండపిలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. పలు డిమాండ్ లు అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటి కరణ రద్దు చేయాలని కోరారు. అంతేకాక స్వామి నాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, ఉపాధిహామీ పథకంలో కూలీలకు 200 పని దినాలు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో సంయుక్తకిసాన్



మోర్చా నాయకులు వై.చంద్రశేఖర్, ఆర్.లక్ష్మి, ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య, వేసుపోగు రూబెన్, దేపూరి బ్రహ్మయ్య, శ్రీనివాసులు, బ్రహ్మారెడ్డి, మరియదాసు పాల్గొన్నారు.

# బిజెపి ఒంగోలు పార్లమెంట్ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవంలో ఉదయ్ శంకర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు పట్టణంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు పి.వి.శివా రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా గుజరాత్ మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే పుర్నేష్ మోడీ చేతుల మీదుగా జిల్లా ఎన్నికల కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి రవి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపి సెట్టి ఉదయ్ శంకర్, గిద్దలూరు అసెంబ్లీ ఎస్సీ మోర్చ ఇంఛార్జి బండారు జయ ప్రసాద్ పాల్గొన్నారు.



# రామానాయుడుకి కరణం బలరాం నివాళి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి జొన్నలగడ్డ రామానాయుడుకు ఘన నివాళి అర్పించారు. ఉదయగిరి నియోజకవర్గం కలిగిరి మండలం సిద్దనకొండూరు గ్రామంలోని జొన్నలగడ్డ రామానాయుడు నివాస గృహాన్ని గురువారం కరణం బలరాం సందర్శించారు. ఈ సందర్భంగా రామానాయుడు దశదిన కర్మ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# సేవా ధృక్పదానికి ప్రతీక మేరీకుమారి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: క్యూ-5 మీడియా ప్రతినిధి అయిన మేరి కుమారి సేవా ధృకప్పధానికి ప్రతీక అని పలువురు ప్రముఖులు కొనియాడుతున్నారు. స్థానిక పాలిమేర రోడ్డులో ఉన్న మహిళా మండలిలోని వృద్ధులకు గురువారం మేరీ కుమారి అల్పాహారంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు మీడియా ప్రతినిధి మేరీ కుమారి మాట్లాడుతూ తన సంపాదనలో ఎంతో కొంత పేదలకు, నిరాశ్రయులకు సాయం అందజేయడం ఆనందంగా ఉందని, ఇటువంటి సేవా కార్య క్రమాలు నిరంతరం కొనసాగిస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు పేర్లి బుజ్జిరాజు తదితరులున్నారు.



# కరణం వెంకటేష్‌ను కలిసిన కె చక్రవర్తి

చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కరణం వెంకటేష్‌బాబును మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కె చక్రవర్తి కలుసుకున్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమీషనర్‌గా గబాధ్యతలు స్వీకరించిన కె చక్రవర్తి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కె చక్రవర్తి కరణం వెంకటేష్‌బాబుకు పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని దర్శి అద్దంకి రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా జనసేన పార్టీ జెండా ఎగురవేసి, కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దిరిశాల ఏసురెడ్డి, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబెర్ పసుపులేటి చిరంజీవి, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబెర్ పుప్పాల రుద్రా, ఐటి కోఆర్డినేటర్ ఉల్లి బ్రహ్మయ్య, దర్శి పట్టణ అధ్యక్షులు చాతిరసి కొండయ్య, ముండ్లమూరు మండల ప్రెసిడెంట్ తోట రామారావు, కురిచేడు మండల ప్రెసిడెంట్ వి. శేషయ్య, తాళ్లూరు మండల ప్రెసిడెంట్ కూతలా ప్రసాద్, దొనకొండ మండల ప్రెసిడెంట్ గుండాల నాగేంద్ర ప్రసాద్, దర్శి మండల ప్రెసిడెంట్ పుప్పాల భూలక్ష్మి, పుప్పాల పాపారావు, దొనకొండ టౌన్ ప్రెసిడెంట్ యం.డి.షఫీయుల్లా ఖాన్, జనసైనికులు, వీరమహిళలు, జనసేన, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటు హక్కు వినియోగంపై డెమో నిర్వహణ

పొదిలి,మేజర్‌న్యూస్ : పొదిలి ఎంపియూపి స్కూలులో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఓటు హక్కు వినియోగంపై డెమో నిర్వహించారు. కొత్తగా ఓటు హక్కు పొందిన వారు ఎలా వినియోగించుకోవాలని మిషన్ ద్వారా డెమో నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ మస్తాన్‌వలి, ప్రాజక్టు ఆఫీసర్ మస్తాన్‌వలి, బిఎల్ఓ విజయ, స్థానికులు బండి అశోక్, ఆరిక రాము, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



# పోషన్ పక్వాడా కార్యక్రమ అవగాహన ర్యాలీ

పొదిలి,మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పోషన్ పక్వాడా కార్యక్రమంపై కంభాలపాడు పంచాయతీలో ఐసీడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా జీరో నుంచి ఆరు సంవత్సరాల పిల్లల బరువులు, ఎత్తులు తీసి, వారికి సిడిపిఓ సుధామారుతి చేతుల మీదుగా మల్టీ విటమిన్ సిరప్‌లను పంపిణీ చేయటం జరిగింది. గర్భవతులు, బాలింతలు పోషకాహార వినియోగం పెంచుకోవాలని సూచించారు. ర్యాలీలో పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుభాషిణి, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రజావతి, నిర్మల, మల్లీశ్వరి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# బిసి మహిళల అభివృద్ధే సీఎం జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం

## – నాల్గవ విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అన్నా

పొదిలి, మేజర్‌న్యూస్: ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీల మహిళల అభివృద్ధే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని గిద్దలూరు ఎమ్మెల్యే,వైకాపా మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు అన్నారు. గురువారం స్థానిక దర్శిరోడ్డులోని మంజునాథ పంక్షన్‌హాల్‌లో పొదిలి, కొనకనమిట్ల మండలాల వైఎస్ఆర్ నాల్గవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 45 నుండి 60 సంవత్సరాల ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళపై నిలబడేందుకు సంవత్సరానికి రూ. 18750 వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ విధంగా నాలుగు విడతలుగా జగన్ ప్రభుత్వం రూ. 75 వేలు అక్కా,చెల్లెమ్మల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా పొదిలి మండలంలో 2656 మంది లబ్ధిదారులు రూ. 18,21 93 750లు,కొనకనమిట్ల మండలంలో 2234 మంది లబ్ధిదారులు 15 కోట్ల 4 లక్షల,56 వేల రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు. ఈ విధమైన సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు. ఆ ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో షేక్ గౌసియా,నగర పంచాయతీ కమీషనర్ చంద్రశేఖరరెడ్డి, పొదిలి, కొనకనమిట్ల ఏపిఎంలు మాణిక్యాలరావు,గోపాల్‌రెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,కేవి రమణారెడ్డి, ప్రురిపూడి,కొనకనమిట్ల ఎంపిపిలు వాకా వెంకటరెడ్డి, మోరబోయిన మురళీకృష్ణయాదవ్,మండల కన్వీనర్లు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి,మోరా శంకర్‌రెడ్డి,పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,జిల్లా ప్రధానకార్యదర్శి జి శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,మాజీ ఎంపిపి కోవెలకుంట్ల నరశింహారావు, కొనకనమిట్ల జడ్పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు,రాష్ట్ర రైతు సంఘం నాయకులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు, ఆవుల వెంకట సుబ్బారెడ్డి,శివాలయం ఛైర్మన్ యక్కలి శేషగిరి,మాజీ శివాలయం ఛైర్మన్ కంకణాల రమేష్,క్లాసవన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి,మాజీ వైకాపా పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీబాష,తలమల్ల సుబ్బారావు,ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి,మాజీ జడ్పిటిసి మెట్టు వెంకటరెడ్డి,మాదాలవారిపాలెం సొసైటి అధ్యక్షులు ఆనికాళ్ళ ఈశ్వర్‌రెడ్డి,మాజీ అధ్యక్షులు కొత్తపులి బ్రహ్మారెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబుబ్‌బాష,షేక్ మస్తాన్‌వలి,మండల జేఏసి కన్వీనర్ పేరం సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి,నగర పంచాయతీ బిసి సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్‌యాదవ్,ఎస్సీసెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు,అధికార ప్రతినిధి కోగర వెంకట్రావ్,మాజీ ఎంపిటిసి షేక్ గౌసియాబేగం,న్యాయవాది ధర్నాసి రామారావు,జేమ్స్,వర్షం ఫిరోజ్,ముక్కు శ్రీనివాసరెడ్డి,గుంటూరి పిచ్చిరెడ్డి,కసిరెడ్డి రమణారెడ్డి,ఆర్యవైశ్య సంఘం నాయకులు తాతా సత్యన్నారాయణ,కొత్తూరి శ్రీను,షేక్ నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఎమ్మెల్యే గొట్టిపాటి పర్యటన వివరాలు

అద్దంకి, మేజర్‌న్యూస్ : స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని పార్టీ కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. శుక్రవారం ఉదయం 9:30కు కొండమంజులూరు గ్రామంలో జరిగే వివాహ కార్యక్రమంలో పాల్గొంటారని అనంతరం ముప్పవరం పార్టీ కార్యాలయం నందు పంగులూరు, కొరిశపాడు మండలాల నేతలతో సమావేశం ఉంటుందన్నారు. 11 గంటలకి బల్లికురవ పార్టీ కార్యాలయం నందు బల్లికురవ మండల సమావేశం, మధ్యాహ్నం ఒంటిగంటకు సంతమాగులూరు అతిథి గృహం నందు సంతమాగులూరు మండల సమావేశం లో పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు కొరిసపాడు లో జండా ఆవిష్కరణ, సాయంత్రం 6 గంటలకు కామేపల్లి కళ్యాణమండపం నందు అద్దంకి పట్టణ మరియు మండల పార్టీ సమావేశం లో పాల్గొంటారని తెలిపారు. రాత్రి 9:30 నిమిషాలకు అద్దంకి పట్టణంలో జరిగే వివాహ కార్యక్రమంలో పాల్గొంటారని పార్టీ కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# అద్దంకి పురపాలక సమావేశం రసాభాస

## వాదోపవాదాల నడుమ సమావేశం నుంచి వెళ్లిపోయిన ఛైర్‌పర్సన్

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పురపాలక సమావేశం రసాభాసగా జరిగింది. పురపాలక సంఘ సమావేశం గురువారం ఉదయం జరిగింది. ఛైర్ పర్సన్ ఎస్తేరమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 15 అంశాలతో కూడిన అజెండాను ప్రవేశపెట్టారు. అజెండాలోని అంశాలను చదవడం ప్రారంభమయ్యే ముందే తెదేపా సభ్యులు వార్డులలోని సమస్యలపై





ప్రస్తావించారు. తమ వార్డులలో మంచినీటి ఎద్దడి నెలకొని ఉందని అదేవిధంగా పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగడంలేదని సమస్యలపై పై సమాధానం చెప్పాల్సిందిగా సభ దృష్టికి తీసుకు వచ్చారు. అదే సమయంలో వైకాపా సభ్యులు అడ్డు తగలడంతో ఇరుపక్షాల సభ్యుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇరుపక్షాల సభ్యులు తమ స్థానాలను విడిచి ఒకరిపై ఒకరు దూషణలకు దిగారు. ఈ నేపథ్యంలో అజెండాలోని 15 అంశాలను ఆమోదిస్తున్నట్లు ప్రకటించి ఛైర్ పర్సన్ ఎస్తేరమ్మ సభ నుంచి వెళ్లిపోయారు. అనంతరం నాలుగు, ఆరువార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ తమ వార్డులలోని సమస్యలను సమావేశంలో ప్రస్తావించడం తప్ప అంటూ ప్రశ్నించారు. పాలకమండలి ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఎన్ఎస్పి కాలువ కట్టపై తట్ట మట్టి అయినా పోసారా అంటూ ధ్వజ మెత్తారు. తమ వార్డుల్లోనే సమస్యలను ప్రస్తావిస్తున్న సమయంలో సభ నుంచి వెళ్లిపోవటం సరైన పద్ధతేనా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఛాంబర్ లో ఛైర్ పర్సన్ మాట్లాడుతూ తెదేపా కౌన్సిలర్లు వార్డులలో జరిగే అభివృద్ధి పనుల పట్ల అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారని అన్నారు. సమావేశాల ప్రారంభం నుండి తనను లక్ష్యంగా చేసుకొని ప్రవర్తిస్తున్నారని వాపోయారు. కౌన్సిలర్లు అందరూ ఒక్కటేనని తన మన అనే భేదం తనకు లేదని పురపాలక సంఘంలోని అన్ని వార్డులు, అందరూ కౌన్సిలర్లు సమానమేనని అన్నారు. ప్రాధాన్యత క్రమంలో అన్నివార్డులలో అభివృద్ధిపనులు చేపట్టినట్లు వివరించారు.

# పేదలకు పథకాలందాలంటే వైసీపీ రావాలి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: పేదలకు వైయస్సార్ కాంగ్రెస్ పాలనలో అందుతున్న పథకాలు కొనసాగాలంటే తిరిగి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డిని గెలిపించు కోవాలని నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ ఓఏటీలో గురువారం వైయస్సార్ చేయూత 4వ విడత కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భం గా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైయస్సార్ చేయూత పథకం ద్వారా మొత్తం 14,175 మందికి రూ. 96కోట్ల లబ్ధి జరిగిందని గుర్తు చేశారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మనందరీ ఆశీస్సులతో వైసీపీ అధికారంలోకి వచ్చి వైయస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి కావాలని అన్నారు.



మన మందరం వైసీపీని రానున్న ఎన్నికల్లో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమీషనర్ కె చక్రవర్తి, ఎంపీడీవో శోభారాణి, డీఆర్‌డీఏ పీడీ కృష్ణ, ఏపీఎం సుబ్బారావు, శ్రీనివాసులు, మెప్మా సీఎంఎం సుబ్రమణ్యం, నాయకులు జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు, గవిని శ్రీనివాసరావు, మల్లెల లలితారాజశేఖర్, ఆసాది అంకాలరెడ్డి, బొడ్డు సుబ్బారావు, బండారు శివపార్వతి, చీమకుర్తి బాలకృష్ణ, నల్లబోతుల రాజ్‌కుమార్, కావూరి రమణారెడ్డి, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, మామిడాల రాములు, మించాల సాంబశివరావు, నాదెండ్ల కోటేశ్వర రావు, బిట్రా శ్రీనివాసరావు, పృథ్వీ ధనుంజయ్, బుర్ల మురళీకృష్ణ, మచ్చా సువార్త, శీలం వెంకటేశ్వరమ్మ, షేక్ మస్తాన్, బక్కా శివప్రసాద్‌రెడ్డి, చిలుకోటి శ్రీనివాసరావు, పట్టెం డేవిడ్ మనోహర్, పర్వతనేని శ్రీనివాసరావు, గుంటూరు వెంకట సుబ్బారావు, పాలపర్తి నాగేశ్వరరావు, బక్కా అద్దంకిరెడ్డి, దేవరపల్లి అబ్రహాం, మాచర్ల ఆంజనేయులు, బండారు జ్వాల, బుర్ల శివ, బొల్లాపల్లి బెంజిమాన్ తదితర వైసీపీ నాయకులు, నియోజకవర్గంలోని అధికారులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట సభను విజయవంతం చేయాలి

పొన్నలూరు, మేజర్‌న్యూస్: టీడీపీ బీజేపీ జనసేన ఆధ్వర్యంలో చిలకలూరిపేట సమీపంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర పరిశీలకులు భేరి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు.



మండల కేంద్రమైన పొన్నలూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అనుమోలు సాంబశివరావు అధ్యక్షతన గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను తరిమికొట్టే సమయం దగ్గరలో ఉందన్నారు. ఎన్నికలు ఎపుడూ జరిగిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని తెలిపారు. టీడీపీ బీజేపీ జేనసేన పార్టీ కలయికతో వైసీపీలో కలవరం మొదలైందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు మాట్లాడుతూ ఉమ్మడి బహిరంగ సభకు నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. 2024లో కొండపి ఎమ్మెల్యేగా స్వామి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్, సీనియర్ నాయకులు కర్ణా కోటిరెడ్డి, పిల్లి వెంకట నారాయణరెడ్డి, సన్నమూరి నరసింహారావుతోపాటు అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సెంట్రల్ పోలీస్ ఫోర్స్‌తో రోడ్ షో

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని రాష్ట్రీయ రహదారిపై మార్కాపురం డిఎస్పీ, కంభం సీఐ, బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు ఆధ్వర్యంలో సెంట్రల్ పోలీస్ ఫోర్స్‌తో రోడ్ షో నిర్వహించారు. 2024 ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు సెంట్రల్ పోలీస్ ఫోర్స్‌తో పర్యటించి ప్రజలకు రక్షణ కల్పించే దిశగా జిల్లా పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకున్నారు. బేస్తవారిపేట పోలీసుల రోడ్ షో నిర్వహించారు. మరో రెండు మూడు రోజులలో



రానున్న ఎన్నికల కోడ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ రోడ్ షో నిర్వహించామని పోలీసు అధికారులు వెల్లడించారు.

# నాలుగో రోజుకు చేరిన అంగన్వాడిల దీక్షలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: తమకు ప్రమోషన్స్ ఇవ్వాలని కోరుతూ అంగన్వాడీ ఆయాలు చేస్తున్న నిరవధిక దీక్షలు గురువారం మద్దిపాడు హెడ్ క్వార్టర్ నందు నాలుగో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో ప్రమోషన్స్ ఇవ్వకుండా ఆపుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా వారికి ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. దీక్షలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు జయప్రద, అంగన్వాడిలు గోవిందమ్మ, ధనలక్ష్మి, రజనీ, వరలక్ష్మి, శ్రీదేవి, అంజమ్మ, నిర్మల, యశోద, సుశీల, శారద తదితరులు హాజరయ్యారు.

# రైతుల సహకారంతో పశు వైద్యశాల మరమ్మత్తులు, పునః ప్రారంభం

అద్దంకి, మేజర్‌న్యూస్: పాడి రైతుల ఆర్థిక సహకారంతో అద్దంకి పశు వైద్యశాలకు మరమ్మత్తులు జరిపించి గురువారం పున: ప్రారంభించారు. పశు వైద్యశాల నిర్వహిస్తున్న భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. భవనంలో వైద్యులు, సిబ్బంది, మందులు ఉండే వీలు లేకుండా పోయింది. ప్రభుత్వపరంగా మరమత్తులకు నిధులు కేటాయించేందుకు సాంకేతిక సమస్య అడ్డుగా నిలవడంతో రైతుల స్పందించారు. సుమారు 2:50 లక్షల విరాళాలు సేకరించి వైద్యశాల భవనానికి మరమ్మత్తులు జరిపించారు. ఈ భవనాన్ని గురువారం ఉదయం రైతులందరూ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి మోహన్ రావు, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.



# పట్టణంలో నీటి సమస్య పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్‌కు మున్సిపల్ చైర్మన్ వినతి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌ను కోరారు. గురువారం కనిగిరి రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను మున్సిపల్ చైర్మన్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో వేసవిలో నీటి ఎద్దడి తల్లెత్తకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికకు ఏఎస్‌సి గ్రాంట్ (సహజ విపత్తుల గ్రాంట్) ద్వారా కనిగిరి మున్సిపాలిటీకి 2 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ త్వరిత గతిన గ్రాంట్ ద్వారా నిధులు మంజూరు చేయుటకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినట్లు మున్సిపల్ చైర్మన్ తెలిపారు.

# బాబా ఆలయంలో పూజలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ షిర్డీ సాయి బాబా దేవస్థానంలో నిర్మించిన నవగ్రహ మండప ప్రతిష్టా కార్యక్రమంలో భాగంగా బుధవారం పూజలు ప్రారంభించారు. ఆలయంలో గణపతి పూజా, పుణ్యాహవచనము, యాగశాల ప్రవేశము, యంత్రములకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, విగ్రహములకు జాలాదివాసము, అగ్ని ప్రతిష్ట, లలితా సహస్రనామ పారాయణము అనంతరం తీర్థ ప్రసాదం వినియోగం జరిగినది. పై కార్యక్రమం నకు పూజ్య మాతాజీ శ్రీ విసుద్దానంద భారతీ మా వారు హాజరయ్యారు. రావినూతల రమేష్ శర్మ పూజా కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ దంపతులు ప్రేత్యేక పూజలు నిర్వహించారు. ఉభయ దాతలుగా దేవకి శ్రీనివాసులు దంపతులు, ఏనుముల శ్రీకాంత్ రెడ్డి దంపతులు, వై.దీపక్ రెడ్డి, దేవకి బాలకృష్ణ దంపతులు, పూజా కార్యక్రమములు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ అధ్యక్ష, కార్యదర్సులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, విసి రామశాస్త్రి, ఏసి చెంచులు, మండ్ల వెంకటేశ్వర్లు, ఈర్ల గురవయ్య, టి.గోవిందరావు, సంజీవయ్య, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.



# వి.హెచ్.ఆర్ కళాశాలలో 'బిజినెస్ మోడల్ కాన్వాస్'పై వర్క్‌షాప్

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఇందిరా ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ సెల్ నిర్వహించిన "బిజినెస్ మోడల్ కాన్వాస్"పై వర్క్‌షాప్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషా ఈశ్వరన్ నిర్వహించారు. 100 మంది విద్యార్థులు, 32 మంది సిబ్బంది, 320 మంది ఆన్‌లైన్ లో ఈ వర్క్ షాప్‌లో హాజరైన వారు పాల్గొన్నారు, వ్యవస్థాపకత, ఆవిష్కరణల కోసం విలువైన అంతర్దృష్టులు స్ఫూర్తిని పొందారు. వర్క్‌షాప్ వ్యాపార ఆలోచనలను దృశ్యమానం చేయడం, మెరుగుపరచడం, సృజనాత్మకత, సహకార సంస్కృతిని పెంపొందించడంపై ఆచరణాత్మక మార్గదర్శకత్వాన్ని అందించింది. ఇన్ఫర్మేటివ్ సెషన్‌లు, నెట్‌వర్కింగ్ అవకాశాలను పాల్గొనేవారు మెచ్చుకున్నారు. ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటించారు.



# నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కోటయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన శాలివాహన నాయకులు

పొదిలి మేజర్ న్యూస్ : నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జి కోటయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన శాలివాహన నాయకులు పూల మాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో చేతరాజు పల్లి చంద్రశేఖర్, లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, నవ్యాంధ్రప్రదేశ్ శాలివాహన యువసేన ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు నందమూరి సుబ్బయ్య, నవ్యాంధ్రప్రదేశ్ శాలివాహన యువజన సేన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల వెంటే నా పయనం

- సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతా
- వైయస్సార్సీపీ కార్యాలయం ప్రారంభోత్సవంలో ఇన్‌చార్జి చంద్రశేఖర్





యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక కొలుకుల సెంటర్ నందు వైఎస్సార్సీపీ కార్యాలయం గురువారం యర్రగొండపాలెం ఇంచార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ అంటేనే నేను ఉంటా మీ సమస్యను పరిష్కరిస్తారని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయు సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు భారీగా ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారీగా ర్యాలీ ఏర్పాటు చేసి కార్యకర్తల జన సందోహం మధ్య భారీగా డిజె సౌండ్లతో బాణా సంచాలతో కార్యకర్తల కేరింతలతో ర్యాలీ ఉవ్వెత్తున ఎగసిపడింది. బస్టాండు కూడలిలో గల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వెలుగొండ ప్రాజెక్టు రెండవ టన్నెలు సైతం పూర్తి కావడం జరిగిందని త్వరలోనే వచ్చే సీజన్లో కృష్ణ నదిలో నీరు వచ్చిన వెంటనే ఈ టన్నెల్ ద్వారా వెలుగొండ ప్రాజెక్టుకు మంచినీరు విడుదల చేయడం జరుగుతుందని దాని వలన ఈ ప్రాంత సమస్య శాశ్వత పరిష్కారం జరుగుతుందని అందులో భాగంగానే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో ఈ ప్రాజెక్టు పట్ల శ్రద్ధ వహించి త్వరితగతిన పనులను పూర్తి చేయుటకు కంకణం కట్టుకోవడం జరిగిందని తెలిపారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం తమ నాయకులు కార్యకర్తల ప్రయోజనం కోసమే పరిపాలన సాగించారని ప్రస్తుతం మన వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు నేరుగా డిబిటి నాన్ డిబిటి ద్వారా పథకాలను చేరవేయడం జరిగింది పొరపాట్లకు తావు లేకుండా పథకాల అదేవిధంగా ప్రజలకు గతంలో ఇచ్చిన పెన్షన్లు ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లకు ఎంతో తేడా ఉందని ప్రస్తుతం ఈ ప్రభుత్వం 64 లక్షలకు పైగా వివిధ రకాల పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో వైసిపి కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తున్నారని ఈ కలసికట్టుగా పనిచేయటమే ఇక్కడ ఎప్పటినుండో వైసీపీకి అండగా ఉండి గెలిపించుటలో ప్రధాన భూమిక కార్యకర్తలేనని ఇదే వరవడిని అందరితో కలిసిమెలసి అందరి అభిప్రాయాల మేరకు ఇక్కడ సమస్యల పరిష్కారంలోనైనా అందరిని గుర్తించటం గౌరవించడంలో ఎప్పటికీ మరువనని అందరికీ సమాన అవకాశాలు కల్పించడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమాతమని అందులో భాగమే ఈ వేదికపై ఉన్నటువంటి ఇంతమంది నాయకుల గుర్తింపుకు కారణమని ఆయన తెలిపారు. కార్యక్రమం అనంతరం కార్యకర్తలకు భారీగా భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి, ఎంపీపీ కిరణ్ గౌడ్, జడ్పిటిసి భాస్కర్ సర్పంచ్ అరుణబాయి, అన్ని పంచాయితీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు.

# పాస్టర్ల సమస్య పరిష్కారానికి కృషి

కనిగిరి, మేజర్‌న్యూస్: పాస్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కనిగిరి వైసీపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. కనిగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల పాస్టర్ల ఆత్మీయ సమావేశం స్థానిక ఏబీఎన్ కాంపౌండులో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పరిపాలన కొనసాగాలంటే తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పాస్టర్ల సంఘాల నాయకులు మాట్లాడుతూ జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు పాస్టర్ల అందరం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం 412 మంది పాస్టర్లకు బైబిల్ క్యారియర్ బ్యాగులను ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి దుర్గం బాప్టిస్ట్ చర్చ్ సంఘ కాపరి ప్రభువు మనోహర్ దాస్, సెక్రటరీ తాతపూడి సర్వోన్నత కుమార్, కనిగిరి డివిజనల్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ యూనియన్ నాయకులు రూబెన్, యాకోబు, సుధాకర్, ఏసుదాస్, కనిగిరి నియోజకవర్గం దళిత నాయకులు కటికల వెంకటరత్నం, గోన దానయ్య, కౌన్సిలర్ సతీష్, దళిత నాయకులు డేవిడ్, ఆరు మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.



# రాహూల్ గోల్డ్ క్రియేషన్ గోల్డ్ షాప్ ప్రారంభోత్సవంలో కదిరిపార్థసారథి

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం హైదరాబాద్ నగరంలో చార్మినార్ ప్రాంతంలో శీలంవారిపల్లె గ్రామా నికి చెందిన నాయుడు రాంబాబు సన్ నూతనంగా ప్రారం భించిన రాహూల్ క్రియేషన్ గోల్డ్ షాప్ వ్యాపార సంస్థ ప్రారంభం సందర్భంగా కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరిపార్థసారథి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్ధసారథి, నాయుడు రాధాకృష్ణ, నాయుడు రాంబాబు, రాహూల్, కదిరి కృష్ణ, షేక్ ఖాజావళి, మునగల శ్రీనివాసులురెడ్డి, ప్రసాద్, పలువురు అభిమానులు, వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# నూతన సచివాలయం, ఆర్‌బికె భవనాలు ప్రారంభం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కందులూరు గ్రామంలో నూతన సచివాలయ భవనం, ఆర్బికే భవనం అంగన్వాడి కేంద్ర భవనాన్ని గ్రామ సర్పంచ్ పసుమర్తి ఈశ్వరమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉప్పలపాటి రామరాజు, మండల జెసిఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, టంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు రాఘవరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఉప్పలపాటి సత్యనారాయణ రాజు, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి మన్నం వెంకయ్య, గ్రామ నాయకులు రామిశెట్టి దాసయ్య, పసుమర్తి ఆనంద్‌తో పాటు గ్రామ 11 మంది వార్డు సభ్యులు, వాలంటరీలు, సచివాలయ సిబ్బందితో పాటు గ్రామ కార్యదర్శి శ్యాంసుందర్, వీఆర్వో కృష్ణ కిషోర్‌తో పాటు గ్రామస్తులు విరివిగా పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ చేసిన తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: అంబేద్కర్ భవన్‌లో దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనుకున్న సమయానికి ప్రోగ్రాం కొంత ఆలస్యమైనప్పటికీ వచ్చి రాగానే దివ్యాంగులకు క్షమాపణ తెలియజేశారు. అనంతరం దివ్యాంగులకు ఆయన ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. చివరిగా దివ్యాంగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా భోజన సదుపాయాలను తాటిపర్తి చంద్రశేఖర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులు మాటల్లుడుకుంటూ ఎంతోమంది నాయకులు కార్యక్రమం అయిపోయిన తర్వాత వదిలేసి వెళ్లిపోయిన వాళ్ళు ఉన్నారు కానీ తమ ఆకలిని గుర్తించి భోజన సదుపాయాలను ఏర్పాటు చేసి వ్యక్తి కేవలం తాటిపర్తి చంద్రశేఖర్ మాత్రమే అని వాళ్ళు తెలియజేశారు.




కృతజ్ఞతాభినందనలు
తెలుగుదేశం, జనసేన, బి.జె.పి. గిద్దలూరు అసెంబ్లీ
నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా
నాపై నమ్మకం ఉంచి నన్ను నియమించిన,
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి
శ్రీ నారా లోకేష్ గారికి
నా హృదయపూర్వక కృతజ్ఞతాభినందనలు
తెలియజేసుకుంటూ....
సైకిల్ గుర్తుకు ఓటేద్దాం...
తెలుగుదేశాన్ని గెలిపిద్దాం....
ముత్తుముల అశోక్ రెడ్డి
గిద్దలూరు నియోజకవర్గ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి

# అన్ని వర్గాల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

## - టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో వైసీపి నుండి టీడీపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. పామూరు పట్టణానికి చెందిన 30 కుటుంబాలు ఉప్పలపాటి హరిబాబు, కటకం శివ ప్రసాద్ ఆధ్వర్యంలో వైసీపి వీడి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో గురువారం టీడీపీలో చేరారు. వైసీపి వీడి టీడీపిలో చేరిన వారికి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే తెదేపాతోనే సాధ్యమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపిని గెలిపిస్తే భవిష్యత్‌కు గ్యారెంటీ ఉంటుం దన్నారు. గత 5 సంవత్సరాలలో ఎన్నడూ చూడని అరాచకాలు, విధ్వంసాలు, కూల్చివేతలు, దోపిడీ, అక్రమాలతో రాష్ట్రంలో అలజడి సృష్టించారని అన్నారు. వైసీపికి ఓటు వేస్తే విధ్వంసానికి నాంది పలికినట్లేనని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కటకం శివ ప్రసాద్, వాయినేని మాల్యాద్రి, దిండు మాల్యాద్రి, సుంకే మోహనరావు, పసుపులేటి హాజరత్తు, విష్ణు, గుర్రంకొండ ప్రకాష్, కటకం వేణు, చెన్నయ్య తదితరులు ఉన్నారు.

# వైఎస్సార్ చేయూత పథకంతో మహిళల ఆర్ధికాభివృద్ధి సాధ్యం

## - పొదుపు సంఘాలకు చేయుత చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అన్నా

## - రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను గెలిపించండి





మార్కాపురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీల కోసం ప్రవేశ పెట్టిన వైఎస్సార్ చేయూత పథకంతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుందని మార్కాపురం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. గురువారం మార్కాపురంలోని డ్వాక్రా బజారు సమావేశపు హాలులో మార్కాపురం టౌన్, మార్కాపురం మండలం, తర్లుపాడు మండలాలకు పొదుపు మహిళలకు నిర్వహించిన వైఎస్సార్ చేయూత 4వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఏపీఐఐసి చైర్మన్, జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జంకే వెంకట రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ వైస్సార్ చేయూత పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు తమ కుటుంబాన్ని మంచి ఆర్థిక పటిష్టతోటి ముందుకు తీసుకెళ్లాలని కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం వైసీపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న నన్ను,ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ముఖ్యమంత్రి జగనన్న చిత్ర పటానికి ఎమ్మెల్యే అన్నా,పొదుపు గ్రూప్ మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్బంగా మహిళలు,ఎమ్మెల్యే అన్నాను, ఏపీఐఐసి చైర్మన్ జంకే వెంకట రెడ్డిలను మహిళలు, పలువురు వైసీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది నియోజకవర్గ పరిధిలోని వైసీపీ ముఖ్య నాయకులు, తర్లుపాడు, మార్కాపురం మండలం, మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని వైసీపీ ప్రజా ప్రతినిధులు,జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కో-ఆప్షన్ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, డైరెక్టర్‌లు, మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, సభ్యులు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, మండల పార్టీ కన్వీనర్‌లు, కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు, జేసీస్ ఇంచార్జిలు, సచివాలయ కన్వీనర్‌లు, సోషల్ మీడియా సభ్యులు, గృహ సారదులు, నాయకులు, కార్యకర్తలు, పలువురు గ్రూప్ మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

# ఐ టిడిపి, జనసేన అరాచకంతోనే గీతాంజలి మృతి



దర్శి, మేజర్‌న్యూస్: ఐ టి.డి.పి, జనసేన సోషల్ మీడియా తోనే గీతాంజలి మృతి చెందిందని బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఆరోపించారు. ఐ టిడిపి, జనసేన అరాచకం మూలంగా చనిపోయిన గీతాంజలికి దర్శి మాజీ ఎమెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, జడ్‌పి ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ నివాళ్ళ అర్పించారు. ఆమె మద్దతుగా పి.జి.ఎన్ కాంప్లెక్స్ వద్ద నుండి గడియార స్తంభంకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గీతాంజలి మరణానికి చింతిస్తూ వైసిపి నేతలు కొవ్వొత్తులతో నిరసన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గీతాంజలి మరణానికి చింతిస్తూ జరుగుమల్లి మండల వైసిపి కన్వీనర్ మండల ఉపాధ్యక్షులు బత్తిన మదన్ మనోహర్ దుంప అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కొవ్వెత్తులతో నిరసన ప్రదర్శన చేశారు. గీతాంజలి మరణానికి కారకులను వెంటనే వారిని శిక్షించాలంటూ జరుగుమల్లి వైసిపి నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు కే.ప్రశాంత్ రెడ్డి, కె.హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# మార్కాపురం టిడిపి అభ్యర్థిగా కందుల

## - టిడిపి శ్రేణుల సంబరాలు

పొదిలి,మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేరును అధిష్టానం ప్రకటించడం పట్ల గురువారం పట్టణంలో టిడిపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ఈ సంధర్భంగా భారీ భాణా సంచాను కాల్చి,అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు.రానున్న ఎన్నికల్లో అందరు కలిసికట్టుగా టిడిపి అభ్యర్థి కందుల గెలుపుకు కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,మాజీ సర్పంచ్‌లు కాటూరి చిన్నబాబు,స్వర ్ణగీత,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,మండల కన్వినర్ మీగడ ఓబులరెడ్డి,పట్టణ కన్వినర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష,రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష,జిల్లా లీగల్‌సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్,జిల్లా కార్యదర్శులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,పొల్లా నరసింహారావుయాదవ్, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు,గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్(బూన్),వరికుంట్ల నిరంజన్‌కుమార్,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను,మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు,మాఇళ్ళపల్లి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపిటిసిలు ఇమాంసాహెబ్, గాలిముట్టి నరసింహారావు,మహిళా నాయకులు సోమిశెట్టి చిరంజీవి, షేక్ షహనాజ్‌బేగం,షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున,మద్దిరాల నరసారెడ్డి,వీరిశెట్టి సురేష్,షేక్ మౌలాలీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాంగణ ఇంటర్వ్యూలో సెయింట్ ఆన్స్ విద్యార్థులు ఎంపిక

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్‌కు 5గురు ఎంపిక అయ్యారని కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు గురువారం ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాల రావు మాట్లడుతూ బుధవారం ఒంగోలు దామచర్ల ఆంజనేయుల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలో గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ చెన్నై వారు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో పాలిటెక్నిక్ 3వ సంవత్సరం చదువుతున్న 5గురు సెయింట్ ఆన్స్ విద్యార్థినులు ఎంపిక అయ్యారని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రవేటు పాలిటెక్నిక్ కళాశాలల నుండి 31 మంది ఎంపిక అవ్వడం జరిగిందన్నారు. అనంతరం డిప్లమా డిప్యూటి డైరక్టర్ (పాలిటెక్నిక్) డా.కె.విజయ భాస్కర రెడ్డి మాట్లడుతూ ఇ.సి.ఇ విభాగము నుండి కె.స్వాతి, యస్.వసంత, యన్.గోవర్ధిని, ఇ.ఇ.ఇ విభాగము నుండి యం.లోహిత, వై.మౌనికలు ఎంపికయ్యారని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరానికి రూ.3.00లక్షల వేతనంతో, ఉచిత వసతి, భోజన, భీమా, ఇతర సౌకర్యాలను కలుగజేస్తారన్నారు. ఈ ఇంటర్వ్యూలో ఎంపికైన విద్యార్థినులను వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



# మున్సిపల్ అభివృద్ధికి కృషి

## - చైర్మన్ పిచ్చయ్య

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతీ అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య కోరారు. నగర పంచాయతీ సమావేశం చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో నగర పంచాయతీలో అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో కమీషనర్ మహేష్, డిఈ రహీం, వైస్ చైర్మన్లు స్టీవెన్, కోటయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఐఎన్‌టిఎస్ఓలో శ్రీచైతన్య విద్యార్థుల సంచలన ఫలితాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక మంగమూరు రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో ఐఎన్‌టియస్ఓ రెండవ దశ ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో చైతన్య విద్యార్థులు ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ ఒకరు, థర్డ్ ర్యాంక్ ఇద్దరు, ఫోర్త్ ర్యాంక్ ఒక్కరు, 5వ ర్యాంక్ ముగ్గురు, ప్రత్యేక బహుమతులు 5, ప్రోత్సాహక బహుమతులు 36, బంగారు పతకాలు 117, మెరిట్ సర్టిఫికేట్స్ 294 మంది సాదించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భారతి మాట్లాడు తూ శ్రీచైతన్య పాఠశాల సిలబస్, కర్‌క్యులమ్, విద్యా ప్రణాళికల వల్ల ఇటువంటి ఫలితాలు సాధించగలుగు తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అనీల్, సమన్వయకర్త శ్రీనివాసులు, డీన్ శేషయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## టీడీపీ నుండి వైసీపీలోకి చేరికలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సంజీవరావుపేట పంచాయతీలో దాదాపు 21 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీని వీడిన వారు సిరిగిరి దిబ్బయ్య, వేములపాటి చెన్నయ్య, వేములపాటి కేసన్న, వేములపాటి శేఖరు వేములపాటి పిచ్చయ్య రాచకొండ ప్రసన్న, సిరిగిరి ఓబులేసు, రాచకొండ కాశీ, వీరి అనుచరులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కెపి నాగార్జున రెడ్డి ఆహ్వానించారు. వీరందరూ వైఎస్ఆర్సిపి విజయానికి కృషి చేస్తామని తెలియజేశారు. తమిదల కోటీశ్వర రెడ్డి, గంగారపు నాగిరెడ్డి, శీలం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

## ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని షాది ఖానాలో జరిగిన ముస్లింలతో ఆత్మీయ సమ్మేళనంలో గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆప్షన్ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం ముఖ్య నాయకులు, సోదరులు భారీగా హాజరయ్యారు.

## టీడీపీ జెండాను ఆవిష్కరించిన ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపం వద్ద తెలుగు దేశం పార్టీ జెండాను టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, కొంజేటి సుభాషిని, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు) గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, మన్నం రమణయ్య, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, డివి మనోహర్, మద్దిశెట్టి రమాదేవి, పిష్ రంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు అమ్ముకుంటున్న సీఎం జగన్: ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: సంతలో పశువుల్ని అమ్ముకున్నట్లు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఏపీపీఎస్సీ ఉద్యోగాలను అమ్ముకుంటున్నారని తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ ఏపీపీఎస్సీలో 150 కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. గ్రూప్ వన్ మెయిన్స్ లో జగన్ రెడ్డి ప్రభుత్వ అక్రమాలు హైకోర్టులో బహిర్గతం అయినాయి అన్నారు. ఒక డిప్యూటీ కలెక్టర్ పోస్టు 2.50 కోట్లు, డీఎస్పీ పోస్టు 1. 50 కోట్లు చొప్పున 30 డిప్యూటీ కలెక్టర్, 25 డిఎస్పి పోస్టులను భర్తీ చేసి అమ్ముకున్నారన్నారు. ఏపీపీఎస్సీలో మోసాలపై ఏపీపీఎస్సీ కార్యదర్శి ఆంజనేయులు, చైర్మన్ గౌతమ్ సవాం గ్ పై చర్యలు తీసుకోవాలన్నారు. మీడియా సమావేశం లో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్ల నరసింహారావు, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు) సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్. గౌస్‌బాషా, గుంటుపల్లి దశరథ రాములు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, ఆకుపాటి వెంకటేష్, ఉప్పుగండ్ల సురేష్, డోలా శేషాద్రి, దేవరపు మాల్యాద్రి, దయిండే శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైసీపిని గెలిపించుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైసీపి ని గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు ఇందిరా కాలనీలో వైసీపి శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వైస్ చైర్మన్ పులి శాంతి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న దేశంలో ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని అన్నారు. దేవకీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనిగిరి ప్రాంతం అభివృద్ధికి వైసీపి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు, మాజీ ఏఎంసి చైర్మన్ సరిత రెడ్డి,రామనబోయిన శ్రీనివాసులు, కౌన్సిలర్ పసుపులేటి దీప, దేవకీ సత్యవతి, దేవరాజ్, వైసీపి నాయకులు కౌన్సిలర్ పెన్నా ఏడుకొండలు, దాసరి మురళి, గూడూరు అబ్రహం లింకన్, పి.అరుణోదర్, బసిరెడ్డి పిచ్చిరె డ్డి, టౌన్ యూత్ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, షేక్ ఖాదర్ బాషా, కొండలు, దద్దాల రాములు, నాలి వెంకటే శ్వర్లు, దాసరి మాల్యాద్రి, షేక్ షరీఫ్, ఎస్.హరి, మన్సూర్, జిలాని, కనమర్లపూడి లక్ష్మి, పసుపులేటి దుర్గమ్మ, గృహ సారధి నాగమణి, గుంటక లంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో జనసేన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా జనసేన టిడిపి బిజెపి నాయకులు సమిష్టిగా కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని జై జనసేన పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం రావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన మరింత అభివృద్ధి చెందాలని రానున్న ఎన్నికల్లో జనసైనికులు కష్టపడి పనిచేసి టీడీపీ బిజెపి నాయకులతో సమన్వయంగా కలిసిమెలసి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేయాలని అదేవిధంగా జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయానికి అనుగుణంగా వైసిపి విముక్త రాష్ట్రంగా టీడీపీ జనసేన బిజెపి ప్రభుత్వం సాధించడానికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు జానపాటి రాజా, జనసేన టీడీపీ బిజెపి నాయకులు రేనాటి వెంకటేశ్వర్లు, యం.లక్ష్మణయాదవ్, తోట వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, కమతం రవి, సంగిశెట్టి సుబ్బు, గుర్రం హరి, పొర్ల రాంబాబు, సంగిశెట్టి సాయి, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ కి విరాళం ఇచ్చిన కోన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల గౌడ సంఘీయుల కోరిక మేరకు బాపట్ల నందిరాజుతోట వద్ద గల 73 సెంట్ల ప్రభుత్వ భూమిని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించారు.ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు.ఈ సంద ర్భంగా కోన మాట్లాడుతూ నా వంతుగా ప్రథమంగా పనులు ప్రారంభించడం కోసం లక్ష రూపాయలు విరాళం అందజేస్తానని ప్రభుత్వం నుండి కూడా భవన నిర్మాణానికి నిధు లు వచ్చే విధంగా కార్యాచరణ చేస్తానని గౌడ సంఘస్తులు అందరూ భవన నిర్మాణం కొరకు కమిటీగా ఏర్పడి త్వరగా పనులు ప్రారంభించాలని ఇందులో రాజకీయాలకు తావు లేకుండా ఎవరు అడ్డంకులు ఏర్పరచకుండా అందరూ కలిసికట్టుగా పనులు చేసుకోవాలని ఆయన తెలియజేశా రు.ఈ సందర్భంగా గౌడ సంఘీయులైనటువంటి పీట. వెంక టేశ్వరరావు భవన నిర్మాణానికి లక్ష రూపాయలు, కేసా ని రాజు 50 వేల రూపాయలు విరాళం ప్రకటించారు.ఈ కార్య క్రమంలో బాపట్ల నియోజకవర్గస్థాయిలో ఉన్న గౌడ సంఘ నాయకులు గౌడ సంగీయులు పెద్దలు పాల్గొనడం జరిగింది.

## రక్తదానం చేయటం వలన ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని డాక్టర్ టీవీ కోటేశ్వరావు అన్నారు. గురువారం మండలంలోని కావూరు ఆర్.బి.కె కేంద్రంలో ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా అనేక మంది పేదలను ఆదుకోవటానికి ఉపయోగ పడుతుందన్నారు. ఈ శిబిరం ద్వారా 24 మంది విద్యార్థులు ఆరుగురు గ్రామస్తులు రక్తదానం చేశారన్నారు. అదేవిధంగా రైతులకు వ్యవసాయం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వై.రామకృష్ణ సయ్యద్ అత్తర్ హుస్సేన్ డాక్టర్ కే.కృపావతి డాక్టర్ జి. వీరప్రసాద్ కే. లావణ్య కే. కార్తీక్ కే. వెంకటేశ్వరావు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## విత్తనాలు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు తీసుకోవాలి

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులం దరూ తమ తమ గ్రామాల్లో గల ఆర్ బి కే ల ద్వారానే విత్తనాలు పురుగు మందులు కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ సంచారకులు వై.రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని కావూరు రైతు భరోసా కేంద్రంలో ఆయన రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్ బి కే ల ద్వారానే పంట నమోదు చేసుకోవా లన్నారు. ధాన్యం కొనుగోలు పంట యాజమాన్య పద్ధతులు రైతులకు అందుబాటులో ఉండేందుకే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె వ్యవసాయ సంచారకులు సయ్యద్ అత్తర్ హుస్సేన్ ఏ ఈ ఓ మాధవి వి ఏ ఏ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సాంబశివరావును కలసిన జడ్పీటీసీ పిట్ల



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ మార్టూరు మండలం పరిశీలకులుగా నియమితులైన పర్చూరు శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరు సాంబశివరావును కర్లపాలెం జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీడీపీ నాయకుల ఆనందోత్సవం

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలో గురువారం గిద్దలూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డికి టిడిపి జనసేన బిజెపి పొత్తులో భాగంగా గిద్దలూరు నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిగా ముత్తుమల అశోక రెడ్డికి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించడం లో బేస్తవారిపేట పట్టణంలో పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు ఆధ్వర్య ంలో పటాసులు కాల్చి ఆనంద ఉత్సవం జరుపుకున్నారు. టిడిపి నాయకులు పూనూరు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి జనసేన బిజెపి పొత్తులో భాగంగా గిద్దలూరు నియోజకవర్గ టికెట్ టిడిపి ముత్తుమల అశోక్ రెడ్డి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గిద్దలూరు నియోజకవర్గం టిడిపి గెలుపు కోసం టిడిపి జనసేన బిజెపి అందరం కలిసి మంచి మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోరెడ్డి మోహన్ రెడ్డి, దూదే కుల ఆదాం, ముప్పూరు రాము, కూలింగ్ షాపు బాషా, ఎస్‌కే రషీద్, బైరగాని శం కర్, సందు రమేష్, సుబ్రహ్మణ్యం, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కెజిబివిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురం కస్తూర్భాగాంధీ విద్యాలయంలో విద్యార్థినుల ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ రేష్మ ఒకప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆరవ తరగ తిలో 40, ఏడవ తరగతిలో 29, 8వ తరగతి లో 13, 9వ తరగతిలో 3, జూని యర్ ఇంటర్ 40,సీనియర్ ఇంటర్ 22సీట్లు ఖాళీలు ఉన్నట్లు అర్హత కలిగిన విద్యా ర్థునులు ఏప్రిల్ 11వతేదిలోపు ఆన్ లైన్ నందు దరఖాస్తు చేసుకోవాలని వివ రాలకు 7981882238 ఫోన్ చేసి సంప్ర దించాలని ప్రిన్సిపాల్ ఒకప్రకటన లో తెలిపారు.





# విజయం మనదే

- గ్రామాల్లో ప్రతీ ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి
- చింతలపల్లె శంఖారావంలో ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసే తనదే విజయం అని టీడీపీ ఇన్ఛార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఘంటాపథంగా తెలియచేశారు. కొమరోలు మండలం, చింతలపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన శంఖారావం కార్యక్రమంలో పాల్గోన్న ముఖ్య అతిధిగా పాల్గోన్న అశోక్ రెడ్డికి, జనసేన ఇన్ఛార్జ్ బెల్లంకొండ సాయిబాబుకి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మేళాతాళాలతో, తప్పేట్లతో, టపాసులు పేల్చుతూ, పూలమాల శాలువాలు వేసి ఘణ స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి టీడీపీ జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో మాట్లాడుతూ గిద్దలూరు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిల ఉమ్మడి అభ్యర్థిగా నన్ను ప్రకటించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి, బీజేపీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికలు స్థానికుడనైనా నాకు, పక్క నియోజకవర్గాల నుండి వలస వచ్చిన స్థానికేతరులకు జరిగే ఎన్నికలు అని నాడు తెలుగుదేశం హయాంలో గ్రామాల్లో ఎంతో అభివృద్ధి చేశానని, రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆశీర్వాద బలంతో రాబోయే ఎన్నికల్లో ఘణ విజయం సాధించి గ్రామాలను, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని గిద్దలూరు ప్రజలకు సంక్షేమాన్ని అందించటం నా బాధ్యత, నా కర్తవ్యమని, గ్రామాల్లో తెలుగుదేశం జనసేన బీజేపీ శ్రేణులు సైనికుల్లా పని చేసి రాష్ట్రంలో నియంత పాలనను గద్దె దింపేందుకు సందిద్ధం అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల అధ్యక్షుడు బొనేని వెంకటేశ్వర్లు, ముత్తుముల సంజీవరెడ్డి, వీరంరెడ్డి కృష్ణమోహన్ రెడ్డి , కొంకాల కొండయ్య , కొంకాల నరసింహులు ,కనిమల వెంకట సుబ్బయ్య, రాయ వెంకటేశ్వర్లు (చంద్రబాబు), మలికపల్లె యల్లారి నాయుడు, ఉతా రాములు, యల్లాల ఓబులేసు , సుబ్బారెడ్డి, కిరణ్ , ఓబుల్ నాయుడు, మరియు మండల టీడీపీ నాయకులు, జనసేన నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## దంతులూరి వారి ఓణీల వేడుకల్లో ప్రజా ప్రతినిధులు





కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి యంపిపి దంతులూరి ప్రకాశం మను వరాలు దంతులూరి కరుణాకర్ కుమార్తె ఓణీల వేడుక గురువారం చాకిరాల గ్రామంలో జరిగింది. ఈ వేడుకకు కనిగిరి వైసీపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి, పిఆర్ఆర్ డబ్ల్యూఎస్ ఏఈలు తిరుపాలయ్య, శ్రీకాంత్, వాగుపల్లి సర్పంచ్ గోవిందరెడ్డి, వైసీపి నాయకులు బొర్రరెడ్డి, హనుమారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సూరసాని మోహన్రెడ్డి, కె.వెంకటరత్నం తదితరులు హాజరై ఆశీర్వదించారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్నగొల్లపల్లి గ్రామంలోని నాగు లేరు ఒడ్డున వెలసిన శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి వారి గుడి పునః నిర్మాణ పనులను గురువారం జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ



కమిషనర్ ఆదేశాల మేరకు భూమి పూజ ఆలయ పునః నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ ఆలయానికి పునర్నిర్మాణానికి అవకాశం ఇచ్చిన ప్రభుత్వం వారికి కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు ఈ ఆలయాన్ని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందేందుకు మా కమిటీ వారు శాసశక్తుల కష్టపడి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సానికొమ్ము అహల్య, సానికొమ్ము జగన్మోహన్ రెడ్డి, సానికొమ్ము కాశిరెడ్డి, మాలపాటి కృష్ణారెడ్డి, బత్తుల శ్రీనివాసులు, మాలపాటి రవికుమార్ రెడ్డి, చెక్క చెన్నకేశవులు, మల్లెల చిన్న కాశిరెడ్డి, బైలా వెంకటనారాయణ, దేవి రెడ్డి శ్రీనువాసుల రెడ్డి, సానికొమ్ము ఉపేందర్ రెడ్డి, పూజారులు వేద మంత్రాలు చదివి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.

# రైతుల పాలిట కేడి ‘మోడీ’

- విజయవంతంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక బైక్ ర్యాలీ





ఒంగోలు, మేజర్‌న్యూస్: రైతుల పాలిట దేశంలోని అతిపెద్ద కేడి ప్రధాని మోడీ అని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు ధ్వజమెత్తారు. ఢిల్లీలో సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న మహా పంచాయత్ కార్యక్రమానికి సంఘీభావంగా ఒంగోలు నగరంలో గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీ అనంతరం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన సభకు సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ఎస్.లలిత కుమారి, భీమవరపు సుబ్బారావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు అధ్యక్ష వర్గముగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ 2021 డిసెంబర్ 9వ తేదీన ఢిల్లీలో రైతు ఉద్యమం విరమణ సందర్భంగా ప్రధాని మోడీ దేశ రైతాంగానికి క్షమాపణలు చెప్పడంతో పాటు, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు సమగ్ర పంటల ఉత్పత్తి ఖర్చుకు అదేవిధంగా 50% కలిపి కనిష్ట మద్దతు ధర వచ్చేలా, దానికి చట్టపరమైన హామీ కల్పించేలా రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించి ప్రధాని మోడీ దేశంలోని రైతాంగాన్ని నిలువునా మోసం చేశారన్నారు. రైతాంగ ఉద్యమాన్ని నిలువునా చీల్చేందుకు కుట్రలు పొందిన ప్రధాని నరేంద్ర మోడీ సిగ్గుపడాలి అన్నారు. బిజెపి కుట్రను ఐక్యంగా తిప్పి కొట్టిన రైతు సంఘాలు, కార్మిక సంఘాలు చేసిన కృషి అభినందనీయమన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచనను వెంటనే కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ 60 సంవత్సరాల నిండిన పేద రైతుకు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఓపిజిఆర్ రాష్ట్ర అధ్యక్షులు షావలి సుధాకర్, దాసరి సుందరం, కే.జార్జ్, సిపిఐ, సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శులు పివిఆర్ చౌదరి, జి.రమేష్, ఐద్వా నాయకురాలు కంకణాల రమాదేవి. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, పి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా స్థానిక మినీ స్టేడియం వద్ద నుండి ఒంగోలు నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీ మినీ స్టేడియం, నెల్లూరు బస్టాండ్, కలెక్టర్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, కొండపైన శివాలయం, జిల్లా గ్రంథాలయం, కోర్టు సెంటర్, మంగమూరు రోడ్డు క్రాస్ రోడ్, కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్, ఆర్టీసీ బస్టాండ్, అద్దంకి బస్టాండ్, బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్, పాత కూరగాయల మార్కెట్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు.

## ప్రాధమిక ఆరోగ్యకేంద్ర కార్యకర్తలకు శిక్షణ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజక వర్గంలోని నాలుగు ప్రాధమిక కేంద్ర ఆరోగ్యకార్యకర్తలకు తాళ్లూరు మండల ఆరోగ్య కేంద్రంలో హిమోగ్లోబిన్ పరీక్షలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య కార్యకర్తల ట్రైనర్స్ ఆర్.వెంకట్, కె.పవన్ కుమార్ పాల్గొని హెచ్‌బి



నూతన యంత్రాల పనితీరు, పరీక్షల నిర్వహించు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పీహెచ్.బి వైద్యాధికారి ఖాదర్ మస్తాన్ బి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ట్రైనర్స్ చెప్పిన అంశాలను క్షేత్ర స్థాయిలో పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. మారెళ్ల, తూర్పుగంగవరం, ముండ్లమూరు, తాళ్లూరు పీహెచ్‌బిల పరధిలోని కార్యకర్తలు శిక్షణలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

-మరొకరికి గాయలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద ఉల్లగల్లు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు సునాద్ (48) సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. సహ ఉపాధ్యా యుడు సమాచారం మేరకు మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో పనిచేస్తున్న సుబ్బారావు అనే ఉపాధ్యాయుడు రాజగోపాల్ రెడ్డి నగర్‌లో పనిచేస్తున్న ఎల్ఆర్ సునాద్‌ను తన వాహనంపై ఎక్కించుకొని పెద్ద ఉల్లగల్లు వస్తుండగా ఉల్లగల్లు సమీపంలో ఉల్లగల్లు నుండి వేముల గ్రామానికి చెందిన పంది శ్రీను ఎ.పి39ఎ.ఆర్ 2283 ద్విచక్ర వాహనంపై వేముల వెళ్తూ ఎదురుగా వస్తున్న ఉపాధ్యాయుల వాహనం ఎ.పి27ఎ.యు 3084 ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ రోడ్డు ప్రమాదంలో ఎల్ఆర్ సునాద్ రోడ్డుపై పడి అక్కడి అక్కడే మృతి చెందాడు. మృతి చెందిన సునాద్‌కు భార్య సుభాషిని ఇద్దరు పిల్లలు కలరు. మరో ఉపాధ్యాయుడు సుబ్బారావుకు తీవ్ర గాయాలు కాగా అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స కోసం వెళ్లారు. ఏఎస్ఐ బి. పవన్ కుమార్, ఉపాధ్యాయుడు సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## 15 గొర్రె పిల్లలు సజీవ దహనం





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో 15 గొర్రె పిల్లలు సజీవ దహనం అయ్యి లక్ష యబ్యే వేలు నష్టం వాటిల్లినా సంఘటన గురువారం బొప్పిడివారి పాలెంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆ గ్రామానికి చెందిన కొనికి వెంకటేశ్వర్లు గొర్రె పిల్లలను దొడ్డిలో తొలి దొడ్డి పక్కన ఉన్నా చిల్ల చెట్లుకు నిప్పు పెట్టి పని మీద బజారుకు వెళ్ళాడు. గాలి తోలటంతో నిప్పు రవ్వలు గొర్రె పిల్లలు ఉన్నా గుడిసె మీద పడ్డాయి. గుడిసె కాలిపోయి గొర్రె పిల్లలు సజీవ దహనం అయ్యాయి. ఈ ఘటనలో సుమారు లక్షన్నర నష్టం జరిగిందని బాధితుడు తెలిపారు.

## గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం ప్రాజెక్ట్ నందు గల వేటపాలెం సెక్టార్‌లోని వేటపాలెం -1 అంగన్వాడీ సెంటర్ నందు జరిగిన పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా 0నుండి 6 సంవత్సరం పిల్లలకు ఎత్తులు, బరువులు తీసి లోప పోషణకు గురైన పిల్లల తల్లులకు అవగాహన కల్పించటం జరిగింది. రక్త హీనతతో వున్న గర్భవతులకు, బాలింతలకు తీసుకోవలసిన పౌష్టికాహారం గురుంచి అవగాహన కల్పించటం జరిగింది. 6 నెలలు నిండిన పిల్లలకు తల్లి పాలతో పాటు తప్పనిసరిగాఅనుబంధ పోషకాహారం అందించాలని చెప్పటం జరిగింది. తదుపరి అంగన్వాడి సెంటర్ లో 6నెలలు నిండిన పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం బాలామృతంతో వివిధ రకాల వంటలను తయారు చేసి తల్లులకు చూపించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ యం.సుచిత్ర సూపెర్వైసర్ ఎస్.పుష్పవల్లి, కార్యకర్త భార్గవి, తల్లుల్లు పాల్గొన్నారు.